




www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

SATURDAY 16TH MAY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 59 COST : 3\- KHAMMAM, TELANGANA

శనివారం 16 మే 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక : 59 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## తెలంగాణలో ఇప్పట్లో ఎన్నికలు లేవు

- సర్ ప్రక్రియను హడావిడిగా అమలు చేయడం తగదు
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషన్‌కు పిసిసి వినతి



హైదరాబాద్,మే15.. ఎస్ఐఆర్‌ను హడావిడిగా చేయాల్సిన అవసరం లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. సర్ అంశంపై పీసీసీ బృదం రాష్ట్ర ప్రధాన ఎన్నికల

➢ 2వ పేజిలో..

# పెట్రో, డీజిల్ ధరల పెరుగుదల

- లీటర్‌పై కనీసంగా రూ.3 పెంపు
- ధరలు పెంచుతూ ఆయిల్ కంపెనీల నిర్ణయం



న్యూఢిల్లీ,మే15 ఊహించినట్లుగానే.. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. లీటరు పెట్రోల్‌పై సగటున రూ.3, డీజిల్‌పై రూ.3 పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. పెరిగిన ధరలు శుక్రవారం ఉదయం 6 గంటల నుంచే అమల్లోకి వచ్చాయి. పశ్చిమాసియాలో కొనసాగుతోన్న సంక్షోభం నేపథ్యంలో.. ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరిగాయి. అయినప్పటికీ.. ప్రభుత్వరంగ చమరు కంపెనీలు దాదాపు 11 వారాల పాటు ఇంధన ధరలను స్థిరంగా ఉంచాయి. అయితే, అవి తీవ్ర ఆర్థికఒత్తిళ్లు ఎదుర్కొంటున్న నేపథ్యంలో.. లీటరుకు రూ.3 పెంచి వాహనదారులపై కొంత భారాన్ని మోపాయి. 2022 ఏప్రిల్ నుంచి పెట్రోల్, డీజిల్ ధరలు దాదాపు మారలేదు. అయితే, లోక్‌సభ ఎన్నికలకు ముందు 2024 మార్చిలో లీటరుకు రూ.2 చొప్పున తగ్గించాయి. తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఇంధన ధరలు పెరుగుతాయంటూ ఇటీవల పెద్దఎత్తున ప్రచారం జరిగింది. అయితే, సరిపడా నిల్వలు ఉన్నాయంటూ కేంద్రం వాటిని ఎప్పటికప్పుడు తోసిపుచ్చుతూ వచ్చింది. ఈ క్రమంలో ధరలు పెంచడం గమనార్హం. కాగా.. ఈ ప్రకటనలకు ముందే ఇంధన ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందనే వార్తలు దేశంలోని వాహనదారులను ఆందోళనకు

➢ మిగతా 2వ పేజిలో..




## నీట్ పరీక్ష కొత్త షెడ్యూల్ విడుదల

- జూన్ 21న ఎగ్జామ్ నిర్వహణకు తేదీ ఖరారు
- వివరాలు వెల్లడించిన ఎన్‌టిఎ

న్యూఢిల్లీ,మే15 ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలతో రద్దయిన నీట్ యూజీ 2026 పరీక్షను మళ్లీ నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారైంది. జూన్ 21న, ఆదివారం ఈ పరీక్ష జరగనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శుక్రవారం వెల్లడించింది. ఈ మేరకు ఎన్‌టీఏ తమ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. రీఎగ్జామ్‌కు సంబంధించి అధికారిక మార్గాల్లో వచ్చే సమాచారాన్నే విశ్వసించాలని విద్యార్థులను ఎన్‌టీఏ కోరింది. హాల్‌టికెట్, ఇతరత్రా వివరాలను త్వరలోనే వెల్లడించనుంది. దేశవ్యాప్తంగా వైద్య కళాశాలల్లో

ఎంబీబీఎస్, బీడీఎస్ తదితర కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 3వ తేదీన జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష-యూజీని (నీట్-యూజీ) నిర్వహించిన సంగతి తెలిసిందే. దేశంలోని 551 నగరాలు

➢ మిగతా 2వ పేజిలో..



## ఎన్నికలు కాగానే పెట్రోల్ ధరలు పెంచారు

- మోడీ వైఫల్యానికి ఇది నిదర్శనం
- మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శ

హైదరాబాద్,మే15 ఎన్నికలు పూర్తి కాగానే పెట్రోల్ ధరలు పెంచి బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలను మోసం చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దేశంలో నాలుగు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యే వరకు అందరూ ఊహించిన విధంగా పెట్రోల్ డీజిల్ పెంచకుండా ఆపారన్నారు. ఎన్నికలు పూర్తికాగానే ముఖ్యమంత్రుల ప్రమాణ స్వీకారం కూడా కాకముందే దేశ ప్రజలకు ముఖ్యంగా తెలంగాణ ప్రజలకు పెట్రోల్ ధరలు పెంచి మరోసారి అన్యాయం చేసిందని వెల్లడించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్ పెట్రోల్ ధరలు పెరగవని చాలాసార్లు అన్నారని తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్రోల్ ధరలు పెంచిందని

➢ మిగతా 2వ పేజిలో..

## తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు

### కేశరావు చైర్మన్‌గా కమిటీ ఏర్పాటు

హైదరాబాద్,మే15 ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి, వారి సేవలు,త్యాగాలను గౌరవించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ శుక్రవారం జీఓ ఆర్టీ నం.679 జారీ చేసింది. ఉద్యమంలో కొందరు ప్రాణత్యాగం చేయగా, మరికొందరు శారీరక వైకల్యానికి గురయ్యారు. పలువురిపై కేసులు నమోదై జైలు జీవితం గడిపిన నేపథ్యంలో, వారి సేవలను అధికారికంగా గుర్తించాలనే చాలాకాలంగా ఉన్న డిమాండ్‌పై ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కమిటీకి ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె. కేశవరావు చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. సభ్యులుగా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్సీ విప్ అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డి నియమితులయ్యారు. సాధారణ పరిపాలన శాఖ పొలిటికల్ సెక్రటరీ ఈ కమిటీకి కన్వీనర్‌గా ఉంటారు.

తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు ముందుగా స్పష్టమైన ప్రమాణాలను రూపొందించడం ఈ కమిటీ ప్రధాన బాధ్యత. ఆ ప్రమాణాల ఆధారంగా ఉద్యమకారుల జాబితాను సిద్ధం చేస్తుంది. అనంతరం వారికి ఎలాంటి గుర్తింపు, గౌరవం, సౌకర్యాలు

➢ మిగతా 2వ పేజిలో..



## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ

- జూన్ 2న ఆదిలాబాద్ నుంచి రెండో విడత ప్రారంభం
- గూడులేని ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు
- జాయింట్ సర్వే తో భూ సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం
- పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

➢ 2వ పేజిలో..

## పెట్రో ధరల పెంపు అనివార్యం

- కాంగ్రెస్, బిఆర్ఎస్‌లవి పనీపాటలేని విమర్శలు
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్,మే15 పెట్రోల్, డీజిల్ ధరల పెంపును అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు రాజకీయంగా వాడుకొంటున్నాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ రెండు పార్టీలకు పనీపాట లేదని.. అందువల్లే ఈ తరహా ఆరోపణలు చేస్తున్నాయంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దయచేసి ఆ యా పార్టీల నేతల మాటలు విని మోసపోవద్దంటూ ప్రజలకు స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు పెంపుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. దేశవ్యాప్తంగా పెట్రోలు ధరలు పెరిగాయన్నారు. ఈ పెంచిన ధరలు శుక్రవారం ఉదయం నుంచి అమల్లోకి వచ్చాయని చెప్పారు. అమెరికా, ఇరాన్ యుద్ధ ప్రభావంతోనే పెట్రోల్, డీజిల్ ధరలు పెంపు అనివార్య మైందన్నారు. అంతేకానీ ఇది

➢ మిగతా 2వ పేజిలో..

# 2034 వరకు నేనే ముఖ్యమంత్రిని

- ఆ తరవాత జాతీయ రాజకీయాల్లోకి వెళతా
- రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యంగా పనిచేస్తా
- రాహుల్ తరవాత సెకండ్ ప్లేస్ ఆక్రమిస్తా
- సిఎం రేవంత్ రెడ్డి మరోమార్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్,మే15 తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. 2034లో రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గెలిపించి జాతీయ రాజకీయాల్లోకి వెళ్తానని చెప్పారు. అప్పటి వరకు తానే సీఎంగా ఉంటానన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడమే తన లక్ష్యమని చెప్పారు. జాతీయ రాజకీయాల్లోకి వెళ్లి రాహుల్ తర్వాతి స్థానంలో ఉంటానని వ్యాఖ్యానించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే రాహుల్ గాంధీ లక్ష్యమన్నారు. ఆయనకు ప్రధాని కావాలనే కోరిక లేదని.. ఆ పదవికి పోటీ పడాలని తాను ఒప్పించానని రేవంత్ చెప్పారు. గాంధీ కుటుంబానికి దేశం పట్ల విశ్వాసం ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తనకు చాలా చొరవ ఉందని పేర్కొన్నారు. తన గీత తాను దాటనని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ వేదికగా సీఎం మాట్లాడారు. టీడీపీలో పదేళ్లు పనిచేశానని.. సీఎం చంద్రబాబు ఇప్పటికి తనను గౌరవిస్తారని ప్రస్తావించారు. పార్టీని వదిలిపెట్టిన తర్వాత నాయకుల మధ్య మంచి సంబంధాలు ఉండటం

➢ మిగతా 2వ పేజిలో..

# నీట్ పరీక్ష కొత్త షెడ్యూల్ విడుదల

➢ మొదటి పేజీ తరువాయి

విదేశాల్లోని 14 నగరాల్లో ఈ పరీక్ష జరిగింది. అయితే, ఈ పరీక్ష ప్రశ్నపత్రాలు కొన్నిచోట్ల లీకయ్యాయని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో నాటి పరీక్షను రద్దు చేస్తున్నట్లు ఎన్‌టీఏ ప్రకటించింది. దీంతో దేశవ్యాప్తంగా ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న 23 లక్షల మంది మళ్లీ పరీక్ష రాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాగా.. రీఎగ్జామినేషన్‌కు మరోసారి దరఖాస్తు చేసుకోనక్కర్లేదని, ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని ఎన్‌టీఏ స్పష్టం చేసింది. ఇదిలాఉండగా.. నీట్ పేపర్ లీక్‌పై సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది. ఇప్పటికే పలువురు కీలక నిందితులను అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. రాజస్థాన్‌లోని సికార్‌లో ఈ లీకేజీ వ్యవహారం బయటపడింది. సుమారు 410 ప్రశ్నలతో ఒక గెస్ పేపర్ పరీక్షకు ముందే విద్యార్థులకు అందగా.. అందులోని 120 కెమిస్ట్రీ ప్రశ్నలు పరీక్షలో వచ్చాయనే ఆరోపణలొచ్చాయి. ప్రశ్నల క్రమంతో పాటు ఆప్షన్లు కూడా ఒకే వరుసలో ఉండటంతో లీక్ జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధరించారు. మహారాష్ట్రలోని నాసిక్ నుంచి ప్రశ్నపత్నం లీక్ అయి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. అక్కడి నుంచి రాజస్థాన్, హరియాణా, జమ్మూకశ్మీర్, కేరళ సహా పలు రాష్ట్రాలకు చేరినట్లు దర్యాప్తులో తేలింది. ఈ పేపర్ కోసం విద్యార్థుల నుంచి రూ.5 లక్షల వరకు వసూలు చేసినట్లు సమాచారం.

# పెట్రో ధరల పెంపు అనివార్యం

ప్రజల మీద భారం వేసేందుకు కాదన్నారు. క్రూడాయిల్ దిగుమతికి భారీగా ఖర్చు అవుతుందని వివరించారు. అందుకోసమే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో అమెరికా, జర్మనీ, జపాన్ తదితర దేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సోదాహరణగా వివరించారు. పెట్రోల్, డీజిల్ లీటర్ ధరలు రూ.3కు పైగా పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. వీటి ధరలు పెంచడం వల్ల ప్రజలపై అదనపు భారం పడుతుందంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పైవిధంగా స్పందించారు.

## ఎన్నికలు కాగానే పెట్రోల్ ధరలు పెంచారు

➢ మొదటి పేజీ తరువాయి

గుర్తు చేశారు.గతంలో యూపీఏ ప్రభుత్వం నయా పైసా పెంచక ముందే గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్ర మోడీ అపహాస్యం చేసే విధంగా వ్యవహరిస్తుండే అని చెప్పారు. మూడు రోజుల క్రితం హైదరాబాద్ పర్యటనలో పెట్రోల్, డీజిల్ తక్కువ వాడండి బంగారం కొనవద్దు, నూనె తక్కువ వాడాలి అన్నప్పుడే నడ్డివిరుస్తారని అనుమానం వచ్చిందన్నారు. ఆరు నెలల స్టాక్ ఉందని చెప్పారు. యుద్ధం కారణం చూపుతున్నారని.. యుద్ధం ఈరోజు రాలేదు.. ఇప్పటి నుండో ఉందన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలపై కాంగ్రెస్ పార్టీ అందరం కలిసి వ్యతిరేకిస్తున్నామని.. పెట్రోల్ ధరలపై బీజేపీ నేతలు స్పందించి ముక్కు నేలకు రాయాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు

➢ మొదటి పేజీ తరువాయి

కల్పించాలనే అంశాలపై ప్రభుత్వానికి సిఫారసులు చేస్తుంది. కమిటీ అవసరమైతే అధికారులను పిలిపించుకోవచ్చు. సమాచారం సేకరించవచ్చు. సమావేశాలు నిర్వహించవచ్చు. అవసరమైన ఇతర వ్యక్తులు, అధికారులను కూడా సంప్రదించవచ్చు. కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి వీలైనంత త్వరగా సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు, కార్యదర్శులు కమిటీకి అవసరమైన సహకారం అందించాలని ప్రభుత్వం ఆదేశించింది.

## తెలంగాణలో ఇప్పట్లో ఎన్నికలు లేవు

- సర్ ప్రక్రియను హడావిడిగా అమలు చేయడం తగదు
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషన్‌కు పిసిసి వినతి

హైదరాబాద్,మే15.. ఎస్ఐఆర్‌ను హడావిడిగా చేయాల్సిన అవసరం లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. సర్ అంశంపై పీసీసీ బృందం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించింది. అనంతరం మహేశ్‌గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ వల్లే బెంగాల్‌లో రాజకీయ సమీకరణలు మారాయన్నారు. గెలవాల్సిన పార్టీలు ఓడిపోయాయి. తెలంగాణలో వచ్చే రెండేళ్లలో ఎలాంటి ఎన్నికలు లేవు. ఎస్ఐఆర్‌ను హడావిడిగా చేయాల్సిన అవసరం లేదు. ఆ పక్రియను ఏడాదిన్నరపాటు జాగ్రత్తగా చేయాలని ఇసిని కోరామని వెల్లడించారు.జనగణన పక్రియ ఇప్పటికే జరుగుతోంది. జనగణనతో పాటే ఎస్ఐఆర్ నిర్వహిస్తే సిబ్బందిపై ఒత్తిడి పెరుగుతుంది. ఎస్ఐఆర్‌లో ఓటు తొలగిస్తే దరఖాస్తు చేసుకునే గడువు 3 నెలలకు పెంచాలన్నారు. ప్రత్యక్షంగా 3-4 సార్లు బీఎల్‌వోలు ప్రతి ఇంటికీ వెళ్లి ఓటు తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఈసీని కలిసిన వారిలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

## పెట్రో, డీజిల్ ధరల పెరుగుదల

➢ మొదటి పేజీ తరువాయి

గురిచేశాయి. దీంతో పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరారు. ఈ క్రమంలో కొన్ని బంకుల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. సీఎన్‌జీ వాహనదారులకు కూడా గ్యాస్ కంపెనీలు షాకిచ్చాయి. కిలో సీఎన్‌జీని రూ.2 చొప్పున పెంచాయి. ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్‌పై రూ3.29, డీజిల్‌పై రూ.3.14, తెలంగాణలో పెట్రోల్, డీజిల్‌పై రూ.3 చొప్పున ఆయిల్ కంపెనీలు పెంచాయి. పెట్రోల్ ధరలు: ఢిల్లీలో రూ.97.77, కోల్‌కతాలో 108.74, ముంబయిలో 106.68 , చెన్నైలో 103.67 (?2.83)గా ఉండనున్నాయి. ఇక డీజిల్ ధరలు: ఢిల్లీలో 90.67, కోల్‌కతాలో 95.13, ముంబయి 93.14, చెన్నైలో 95.25గా ఉండనున్నాయి. దాంతో దేశంలోని ప్రధాన మెట్రో నగరాల్లో వీటి ధరలు మారాయి. పశ్చిమాసియాలో చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచంలో ముడి చమురు ధరలు విపరీతంగా పెరిగాయి. దీంతో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచాలని ఆయిలు కంపెనీలు నిర్ణయించాయి. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ మాసాల్లోనే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిన సంగతి తెలిసిందే.ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్‌పై రూ.3.29, డీజిల్‌పై రూ.3.14పై పెంచాయి. తెలంగాణలో పెట్రోల్, డీజిల్‌పై రూ.3 చొప్పున ధరలు పెంచాయి.

# 2034 వరకు నేనే ముఖ్యమంత్రిని

➢ మొదటి పేజీ తరువాయి

చాలా అరుదని తెలిపారు.. పార్టీని వదిలిపెట్టే సమయంలో విజయవాడకు వెళ్లి చంద్రబాబుకు చెప్పి వచ్చానని గుర్తుచేశారు.. కాంగ్రెస్‌ను దేశంలో అధికారంలోకి తేవాలని రాహుల్ గాంధీకి లక్ష్యం ఉందని...కాని ప్రధాని కావాలన్న లక్ష్యం లేదని స్పష్ట చేశారు. వికారాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో ప్రధాని పదవి తీసుకోవాలని తానే రాహుల్ గాంధీకి చెప్పి ఒప్పించానని ప్రస్తావించారు. ఇప్పుడు జనం స్విగ్గి పాలిటిక్స్ కోరుకుంటున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమి నుంచి ప్రధాని అభ్యర్థి రాహుల్ గాంధీనే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ముందు ప్రకటించి తర్వాత ఇండియా కూటమిని ఒప్పిస్తామని తెలిపారు. ఇండియా కూటమి తరుపున ఒక పాలసీ డాక్యుమెంటును తీసుకువచ్చి ప్రజలను తీర్పు ఇవ్వమని కోరతామని అన్నారు. 2024 నుంచి 2034 వరకు కాంగ్రెస్‌కు అధికారం ఇస్తారని చెప్పుకొచ్చారు.. 2034 వరకు తాను తెలంగాణలోనే ఉంటానని.. ఈ ప్రజల కోసమే పనిచేస్తానని తెలిపారు. పదిశాతం జీడీపీని తెలంగాణ దేశానికి ఇచ్చేలా పనిచేస్తానని స్పష్టం చేశారు. 2034 వరకు తానే ముఖ్యమంత్రినని చెప్పుకొచ్చారు. 2034 తర్వాత తాను ముఖ్యమంత్రిగా ఉండనని.. తర్వాత తరానికి అవకాశం ఇస్తానని తెలిపారు. దేశానికి కూడా సేవలందిస్తా అని.. తన అనుభవాన్ని దేశం కోసం పంచుతానని చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేసిన తర్వాత.. ఆయన ఏ బాధ్యతలు అప్పగించిన తీసుకుంటానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## భూగర్భజలాల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు

తాగు నీటి భద్రత పై ప్రత్యేక దృష్టి
నీటి లభ్యత పెరగడంతో పాటు వినియోగం పెరుగుతుంది
ఫ్లోరైడ్,నైట్రేట్ వంటి సమస్యాత్మక అంశాలపై ప్రత్యేక దృష్టి
-మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్,మే15: భూగర్భ జలాల సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు తాగునీటి భద్రత కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.ఫ్లోరైడ్, నైట్రేట్ వంటి సమస్యాత్మక అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన తెలిపారు.శుక్రవారం సాయంత్రం డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. నీటిపారుదల శాఖా ప్రధాన కార్యదర్శి ఇ. శ్రీధర్,గ్రౌండ్ వాటర్ డిపా÷-టం÷-మెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ ,డిప్యూటి డైరెక్టర్ పి.జ్యోతికుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో భూగర్భ జలాల సంరక్షణ అన్నది అత్యంత ప్రాధాన్యతంశమని ఈ విషయంలో రైతులకు ప్రత్యేక అవగాహన కలిగించెందుకు అధికారులు చొరవ చూపాలని ఆయన సూచించారు. అదే సమయంలో నీటిని సమర్థవంతంగా వినియోగించుకునేలా చూడడంతో పాటు వృధా గా పోయే నీటిని నియత్రించేందుకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. తెలంగాణా రాష్ట్రంలో భూగర్భ జలాల లభ్యత పెరుగుతున్నప్పటికీ అదే స్థాయిలో నీటి వినియోగం పెరుగుతున్నందున నీటి వృధాను అరికట్టేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. 2024 తో పోల్చిచూసినపుడు 2025 లో జలాల వినియోగం 45.93 శాతం నుండి 46.86 శాతానికి పెరిగిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు.భూగర్భ జలాల సంరక్షణ అనేది ఒక ఉద్యమంలా ప్రజల్లోకి టిదుకెళ్లాలని నీటి సంరక్షణలో ప్రతీ ఒక్కరిని భాగస్వామ్యం చేయాల్సిన ఆవశ్యకతను ఆయన అధికారులకు వివరించారు. అధికంగా భూగర్భ జలాల వినియోగం అవుతున్న ప్రాంతాలలో భవిష్యత్ అవసరాల దృష్ట్యా నియంత్రణ మీద దృష్టి సారించేయాలన్నారు. వర్షపు నీటిని ఒడిసి పట్టుకునెందుకు గాను ఇంకుడుగుంటల నిర్మాణాన్ని ఇబ్బడిముబ్బడిగా ప్రోత్సాహించాలని ఆయన చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భజలాల పరిమాణాలని నిరంతరం గుర్తించేందుకు వీలుగా 1,771 ఫిజోమిటర్లను వినియోగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.పైగా భూగర్భ జలాల నియంత్రణతో గ్రౌండ్ వాటర్ డిపా÷-టం÷-మెంట్ కు ఆదాయం లభిస్తుందన్నారు.

# గిరిజన ఆర్థిక స్వావలంబనకు ఇప్ప పువ్వు ప్రాజెక్ట్

- గిరిజనుల ఆర్థికాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం
- అడవిని ఆదాయ వనరుగా మార్చే దిశగా ముందడుగు
- గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

హైదరాబాద్,మే15 గిరిజన ప్రాంతాల్లో సంప్రదాయ జీవన విధానానికి ఆధారమైన ఇప్ప పువ్వును గిరిజన కుటుంబాల ఆర్థికాభివృద్ధికి ప్రధాన వనరుగా మలిచే దిశగా తెలంగాణ ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోందని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం డా.బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మంత్రి కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన 'మహువా ఫ్లవర్ ప్రాజెక్ట్ అమలు'పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క,రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డితో కలిసి ఈ వర్క్ షాప్ లో పాల్గొన్నారు. సందర్భంగా మంత్రి అడ్లురి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... గిరిజన ఆదివాసీ మహిళలు, రైతులు, యువత, ముఖ్యంగా అత్యంత వెనుకబడిన గిరిజన వర్గాల జీవనోపాధి మెరుగుదలకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని స్పష్టం చేశారు. అడవుల్లో సహజసిద్ధంగా లభించే ఇప్ప పువ్వు గిరిజన సంస్కృతి, ఆహార సంప్రదాయాలు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు.

ప్రస్తుతం ఇప్ప పువ్వును కేవలం సంప్రదాయ వినియోగానికి మాత్రమే పరిమితం కాకుండా, ఆహార ఉత్పత్తులు, ఔషధ వినియోగాలు, విలువ ఆధారిత పరిశ్రమలు, గ్రామీణ సూక్ష్మ పరిశ్రమల అభివృద్ధికి ఉపయోగించే అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. గిరిజన ప్రాంతాల్లో శాస్త్రీయ సేకరణ, నిల్వ, ప్రాసెసింగ్, మార్కెటింగ్ వ్యవస్థలను అభివృద్ధి చేసి గిరిజన కుటుంబాలకు స్థిరమైన ఆదాయం అందించేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని చెప్పారు. ప్రత్యేకంగా గిరిజన మహిళా సంఘాలు, స్వయం సహాయక బృందాలు, యువజన సమాఖ్యలను ఈ ప్రాజెక్ట్‌లో భాగస్వామ్యం చేసి గ్రామీణ స్థాయిలో ఉపాధి అవకాశాలు పెంచాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. అటవీ సంపదపై గిరిజనుల హక్కులను పరిరక్షిస్తూ, అదే సమయంలో వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా సమగ్ర విధానాలు అమలు చేస్తున్నామని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన, పోషకాహార భద్రత, మహిళా సాధికారత, యువతకు ఉపాధి కల్పన వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని ఇప్ప పువ్వు ఆధారిత ప్రాజెక్టులను రూపొందిస్తున్నామని మంత్రి వెల్లడించారు.. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి అడవి ఉత్పత్తుల విలువను పెంచడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం గిరిజన సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యతగా తీసుకొని పనిచేస్తోందని మంత్రి అన్నారు. గిరిజన ప్రాంతాల్లో సహజ వనరుల ఆధారంగా స్థిరమైన ఉపాధి అవకాశాలు సృష్టించి యువత వలసలను తగ్గించడం, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. ఈ సందర్భంగా వివిధ శాఖలతో అలాగే ప్రభుత్వ యంత్రాంగం ఉమ్మడిగా సమన్వయంతో పైలట్ ప్రాజెక్టులు చేపట్టి, భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా విస్తరించే దిశగా కార్యాచరణ చేపట్టాలని మంత్రి సూచించారు. గిరిజన సంపద గిరిజనులకే లాభదాయకంగా మారే విధంగా పారదర్శక విధానాలతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క గారు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో సహజసిద్ధంగా లభించే ఇప్ప పువ్వు కేవలం అటవీ ఉత్పత్తి మాత్రమే కాకుండా గిరిజన కుటుంబాల ఆర్థిక స్వావలంబనకు బలమైన ఆధారంగా మారే సామర్థ్యం కలిగి ఉందన్నారు. ఇప్ప పువ్వు నుండి లడ్డూలు, నాచురల్ హెల్త్ ఫుడ్స్, సంప్రదాయ ఆహార పదార్థాలు తయారు చేయవచ్చని, ఇప్ప గింజల నుండి నూనె తయారీకి కూడా విశేష అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఇప్ప ఆకులు, పువ్వులు, గింజలు అన్నీ వినియోగంలోకి తీసుకువస్తే గిరిజన ప్రాంతాల్లో చిన్న స్థాయి పరిశ్రమలు ఏర్పడి మహిళలకు పెద్ద ఎత్తున ఉపాధి లభిస్తుందని ఆమె పేర్కొన్నారు. ఇప్ప పువ్వుతో పోషకాహార పదార్థాలు, పిల్లలకు ఆరోగ్యకరమైన స్నాక్స్, మి÷-లలెట్ ఆధారిత ఫుడ్ ప్రొడక్ట్స్, హెర్బల్ టీలు, నాచురల్ స్వీటెనర్లు తయారు చేసే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. గ్రామీణ స్థాయిలో మహిళా సంఘాలకు శిక్షణ ఇచ్చి 'ట్రైబల్ నాచురల్ ఫుడ్ బ్రాండ్స్' రూపంలో మార్కెట్‌లోకి తీసుకురావాలని సూచించారు. గిరిజన మహిళల సంప్రదాయ జ్ఞానాన్ని ఆధునిక సాంకేతికతతో అనుసంధానం చేస్తే ప్రపంచ మార్కెట్‌లో తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావచ్చని సీతక్క పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర పక్రియ

హైదరాబాద్,మే15 పేద కుటుంబానికి సొంత ఇల్లు అనేది కేవలం నివాసం మాత్రమే కాదని, అది వారి ఆత్మగౌరవానికి, భద్రమైన భవిష్యత్తుకు ప్రతీకని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంతరెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరును నిరంతరం కొనసాగించే పక్రియగా చేపట్టిందన్నారు. గూడులేని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు సమకూర్చడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇవ్వని విధంగా ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయంతో పేదల ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టి తెలంగాణా ప్రభుత్వం దేశానికి తలమానికంగా నిలిచిందన్నారు. రెవెన్యూ, హౌసింగ్ అంశాలపై జిల్లాల వారీగా ప్రజా ప్రతినిధులతో నిర్వహిస్తున్న సమావేశాల్లో భాగంగా శుక్రవారం నాడు హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలకు చెందిన ఇన్ ఛార్జి మంత్రులు, జిల్లా మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, హౌసింగ్, రెవెన్యూ, ఫారెస్టు, హౌసింగ్ డిపార్ట్ మెంట్ అధికారులతో మంత్రిగారు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఖమ్మం ఇన్ ఛార్జి మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రులు అనసూయ సీతక్క, కొండా సురేఖ , పొన్నం ప్రభాకర్, పార్లమెంటు సభ్యులు వేం నరేందర్ రెడ్డి, పి.బలరాం నాయక్, కడియం శ్రీహరి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరును విజయవంతంగా పూర్తి చేసి లక్షలాది పేద కుటుంబాల సొంత ఇంటి కలలను నెరవేర్చామని తెలిపారు. 3 లక్షలకు పైగా ఇండ్లను మంజూరు చేయగా, దాదాపు 2.90 లక్షల వరకు గ్రౌండింగ్ కాగా, ఇందులో ఇప్పటికే సుమారు 50 వేల గృహ ప్రవేశాలు కూడా జరిగాయని, అలాగే మరో రెండు లక్షలకు పైగా ఇండ్ల నిర్మాణం పనులు వివిధ దశల్లో ఉన్నాయని మరో రెండు నెలల్లో పూర్తి అవుతాయని తెలిపారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేయగా , ఐటిడిఎ ప్రాంతాల్లోని నియోజకవర్గాలకు అదనంగా ఇండ్లను మంజూరు చేశామని తెలిపారు. వచ్చే నెల రెండో తేదీన ఆదిలాబాద్ జిల్లాలో రెండో విడత ఇండ్ల మంజూరు కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని ఇది ఇంతటితో ఆగిపోదని అర్హులైన ప్రతి లబ్దిదారునికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే వరకు మూడవ, నాలుగవ విడతలుగా ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందన్నారు.

ఉమ్మడి రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇరవై వేల వరకు ప్రభుత్వం నుంచి సహాయం పొందిన వారికి కూడా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ పైలట్ గ్రామాల్లో ఆరువందలకు పైగా చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇండ్లను నిర్మించిన వారి బిల్లులను క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు. పేదవాడు తాను నివశిస్తున్న పూరి గుడిసె స్థానంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటే , తమ ల్యాండ్ అంటూ ఫారెస్ట్ అధికారులు గానీ, సింగరేణి యాజమాన్యం కానీ అడ్డుపడొద్దని చెప్పారు. ఇండ్ల బేస్ మెంట్ కోసం చెరువులు, కుంటల నుంచి మట్టిని తరలిస్తే రెవెన్యూ,

పోలీసు అడ్డు చెప్పకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నుంచి పేదల కోసం భూములను సేకరించి పట్టాలిచ్చారనీ , ఇందులో ఇంకా కొంత భూమి మిగిలే ఉందని దీనిని గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.

ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, రెవెన్యూ విభాగానికి సంబంధించి క్షేత్ర స్థాయిలోని స్థితిగతులపై ప్రజాప్రతినిధుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోడానికి, ఆయా నియోజకవర్గాల్లో ఉన్న సమస్యలను తక్షణం పరిష్కరించే చర్యలు తీసుకునే క్రమంలోనే సమావేశాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజా ప్రతినిధుల సూచనలకు అనుగుణంగా వచ్చే నెలలో ప్రారంభం కానున్న ఇందిరమ్మ ఇండ్ల 2 విడత కార్యక్రమంలో అవసరమైన మార్పులు చేర్పులు చేస్తామన్నారు. ÷ఎఖ్యంగా ఈ నెలాఖరుకల్లా వివిధ నిర్మాణ దశల్లో ఉన్న 2 బిహెచ్ కె ఇండ్లన్నిటికీ లబ్దిదారుల ఎంపికను పూర్తి చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపై ఉందన్నారు. ఈ విషయంలో ఎటువంటి రాజీ పడకుండా, పూర్తి పారదర్శకంగా అర్హులైన నిరుపేదలకే లబ్ది చేకూరేలా చూడాలని స్పష్టం చేసారు. డబుల్ బెడ్ రూం కాలనీల్లో కనీస మౌలిక సదుపాయాలైన విద్యుత్, మంచినీరు, డ్రైనేజి వంటి వాటి పనులను వెంటనే పూర్తి చేయాలని, నిర్మాణంలో ఉన్న కాలనీల్లో టవర్ ను యూనిట్‌గా తీసుకుని , లబ్దిదారుల అసోసియేషన్ ల ద్వారా పనులు వేగవంతం అయ్యేలా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఇసుకను వీలైనంత వరకు సమీప ప్రాంతాల్లోనే అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ÷ూష్ట్రంలో ప్రధానంగా ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో ఎక్కువ మొత్తంలో అటవీభూములున్నాయని, రెవెన్యూ, ఫారెస్ట్ విభాగాల మధ్య చాలా సరిహద్దు వివాదాలు ఉన్నాయని మంత్రి అన్నారు. రెండు విభాగాలు జాయింట్ సర్వే నిర్వహించి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. దీంతో పాటు పట్టా భూములు, రెవెన్యూ, ఫారెస్టు మధ్య కూడా వివాదాలు ఉన్నాయని ప్రభుత్వం ఇటీవల కొనుగోలు చేసిన రోవర్స్ తో సర్వే నిర్వహించి భూ వివాదాలకు ముగింపు పలకాలని ఆదేశించారు. సమావేశాల్లో హౌసింగ్ సెక్రటరీ వి.పి. గౌతం, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఐజి రాజీవ్ గాంధీ హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆది జాంబవ సంఘం అంబలి పంపిణీ



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 15/అక్షరం న్యూస్ -:
మందమర్రి పట్టణంలోని మార్కెట్ లో శుక్రవారం ఆది జాంబవ సంఘం ఆధ్వర్యంలో సంఘం సభ్యుడైన పెద్ద లచ్చన్న సహకారంతో అంబలి పంపిణీ కార్యక్రమము చేపట్టారు. మండుతున్న ఎండల దృష్ట్యా బాటసారులకు, ప్రయాణికులకు, ఆటో డ్రైవర్ లకు ఉపశమనం కలిగించాలని గత పది రోజులుగా చల్ల, అంబలి పంపిణీ కార్యక్రమాన్ని మార్కెట్ లో చేపట్టామని ఆది జాంబవ సంఘం అధ్యక్షులు కంబాల రాజనర్సు, ప్రధాన కార్యదర్శి దాసరి రాజనర్సు లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఈనెల ఆఖరి వరకు కొనసాగిస్తామని దాతలు, సంఘం సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు తుంగపిండి శంకర్, ఉపాధ్యక్షుడు తుంగపిండి శ్రీనివాస్, అధికార ప్రతినిధి ఉప్పులేటి నరేష్, సంయుక్త కార్యదర్శి కలువల శ్రీనివాస్, ఆరెంద కరుణాకర్, దాసరి ఎల్లారం, నాయిని శంకర్ లు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ విధానాన్ని రద్దుచేసి శాశ్వత ఉద్యోగ హక్కు కల్పించాలి

- గుర్తింపు యూనియన్ అధ్యక్షుడు కొక్కిరాల సత్యపాల్ రావు.



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 15/ అక్షరం న్యూస్ -:
ఒరియెంట్ సిమెంట్ అదాని సిమెంట్ దేవాపూర్ ప్లాంట్‌లో పనిచేస్తున్న లోడింగ్ కార్మికుల ఉద్యోగ భద్రత మరియు శాశ్వత ఉద్యోగ హక్కుల పరిరక్షణ కోసం కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేసి వారిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని గుర్తింపు యూనియన్ అధ్యక్షుడు కొక్కిరాల సత్యపాల్ రావు నేతృత్వంలో గుర్తింపు యూనియన్ ఒరియెంట్ సిమెంట్ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (రిజి. నెం. ఈ 2131) ఆధ్వర్యంలో లోడింగ్ నాయకులు, యూనియన్ నాయకులు యాజమాన్యానికి, కార్మిక శాఖ అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. శుక్రవారం జరిగిన ఈ సమావేశం సందర్భంగా లోడింగ్ మరియు యూనియన్ నాయకులు మాట్లాడుతూ, లోడింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులు అనేక సంవత్సరాలుగా సంస్థకు నిరంతర సేవలను అందిస్తున్నప్పటికీ కాంట్రాక్ట్ కార్మికులుగానే కొనసాగుతున్నారని తెలిపారు. ఇది కార్మిక చట్టాల ఆత్మకు విరుద్ధమని పేర్కొన్నారు. కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేసి, సంబంధిత కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ దేవాపూర్ యాజమాన్యానికి, మంచిర్యాల లేబర్ కమిషనర్, రామగుండం అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కార్యాలయాలకు వినతిపత్రాలు పంపించారు. కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత మరియు సంక్షేమం కోసం యూనియన్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు.

## ఇందిర మహిళా శక్తి కార్యక్రమంలో మహిళలకు చీరల పంపిణీ



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిర మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మరియు నగర మేయర్ మహంకాళి స్వామి ఆదేశాల మేరకు 29వ డివిజన్ లింగాపూర్‌లో డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులకు కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని రవి మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, మేయర్ మహంకాళి స్వామి సహకారంతో 29వ డివిజన్ అభివృద్ధికి అధిక నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. భవిష్యత్తులో మహిళలకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని, ఇందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిమ్మరాజుల రవి, వార్డ్ ఆఫీసర్ సంపత్, బిల్ కలెక్టర్ సిద్ధ ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు అర్సనపెల్లి శ్రీనివాస్, అడిచర్ల చంద్రమౌళి, ఎనగందుల సంతోష్, మహిళా సంఘాల ప్రతినిధులు గంగారపు వనజ, సిరిపురం భారతి, ఆశా వర్కర్ పెద్దపల్లి మంజులతో పాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



# అవినీతి రహిత సింగరేణిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి

- పదేళ్ల పాలనలో ఒక మైన్ కూడా తీసుకరాలే.
- బిఆర్ఎస్ ను టీబీజీకేఎస్ ను ప్రజలు నమ్మరు.
- కాంగ్రెస్ నాయకులు సుదర్శన్, లక్ష్మణ్, పవన్ కుమార్.



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 15/అక్షరం న్యూస్ -:
అవినీతి రహిత సింగరేణిగా తీర్చిదిద్దడమే ప్రజాపాలన ప్రభుత్వ లక్ష్యమని డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి లక్ష్మణ్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సొత్కు సుదర్శన్, సీనియర్ నాయకులు శ్రమశక్తి అవార్డు గ్రహీత ఏడుకోల పవన్ కుమార్ లు అన్నారు. శుక్రవారం మందమర్రి ప్రెస్ క్లబ్ లో కాంగ్రెస్ శ్రేణులు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం మందమర్రి ఏరియాలోని కెకె -5 గని లో కార్మికులతో కలిసి గని లోపల పని స్థలాల వద్దకు వెళ్ళి కార్మికుల స్థితి గతులను తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కార్మిక మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి పై ప్రజాపాలన ప్రభుత్వం పైన టీబీజీకెఎస్, బిఆర్ఎస్ ఆరోపణలు సిగ్గు చేటని వారు మండిపడ్డారు. గత బిఆర్ఎస్ హయంలో 10 ఏండ్లు అధికారంలో ఉండి ఒక్క కొత్త బొగ్గు గనిని కూడా తీసుకురాలేని అసమర్థత ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం కదా అని ప్రశ్నించారు. లక్ష మంది ఉన్న కార్మికులను 39 వేల మందికి తీ స ు క ొ వ చ్చి ం ది టీబీజీకేఎస్, బిఆర్ఎస్ కాదా అని విమర్శించారు. ఓపెన్ కాస్ట్ లు వద్దు అండర్ గ్రౌండ్ మైన్ లు ముద్దు అనే నినాదంతో కార్మికులను మభ్యపెట్టింది కేసీఆర్ కదా అని ఆరోపించారు. మంత్రి వివేక్ వెంకటస్వామి లక్ష్యం ఒక్కటే సింగరేణి మనుగడను కాపాడే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారని అన్నారు. టీబీజీకేఎస్, సంఘంను బిఆర్ఎస్ పార్టీ నీ ప్రజలు కార్మిక వర్గం నమ్మే పరిస్థితిలో లేరనీ వారు అన్నారు. ఈసమావేశంలో మందమర్రి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మంద తిరుమలరెడ్డి, జిల్లా కార్యదర్శి ఆకారం రమేష్, పట్టణ ఇంచార్జ్ గోపతి బానే, మైనారిటీ ప్రెసిడెంట్ ఎండి ఆఫీస్, యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ శనిగారపు సాగర్, సేవాదళ్ పట్టణ అధ్యక్షుడు సొత్కు ఉదయ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పైడిమల్ల నర్సింగ్, ఎర్ర రాజు, సట్ల సంతోష్, ఎం.డి జమీల్, గట్ల సారంగపాణి, సోమారపు సామ్యూల్, చిప్పకుర్తి శశిధర్, తుంగ పిండి విజయ్, అన్నం మధుకర్, రాచర్ల గణేష్, చేగుంట శంకరయ్య లు పాల్గొన్నారు.

## 12వ వేజ్ బోర్డు కమిటీ ఏర్పాటు చేయాలని బిఎంఎస్ ఆందోళనలకు పిలుపునిచ్చిన యాదగిరి సత్తయ్య



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
గోదావరిఖని యూనియన్ కేంద్ర కార్యాలయంలో జరిగిన సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో అధ్యక్షులు యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ, బొగ్గు గని కార్మికుల 11వ వేతన ఒప్పందం 30-06-2026తో ముగియనున్న నేపథ్యంలో 12వ వేజ్ బోర్డు కమిటీ ఏర్పాటు కోసం ఇప్పటివరకు కోల్ ఇండియా యాజమాన్యం నోటిఫికేషన్ విడుదల చేయకపోవడం కార్మికుల్లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోందన్నారు. దేశవ్యాప్తంగా ద్వార సమావేశాలు, జనరల్ మేనేజర్ కార్యాలయాల ముందు ఆందోళనలు చేపట్టనున్నట్లు తెలిపారు. అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ బిఎంఎస్ 113వ వర్కింగ్ కమిటీ సమావేశంలో కోల్ ఇండియా, సింగరేణి యాజమాన్యాల కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఉద్యమాలు చేపట్టాలని నిర్ణయించినట్లు చెప్పారు. అలాగే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు విద్యుత్ సంస్థలు సింగరేణికి చెల్లించాల్సిన రూ.51,149 వేల కోట్ల బొగ్గు బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యక్రమాలకు ఆకర్షితులైన సాకలి అశోక్ జనరల్ అసిస్టెంట్‌ను కండువాతో ఆహ్వానించారు. కర్రేవుల మహేష్ ఏరియా ఉపాధ్యక్షుల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సాయివేణి సతీష్, గంగిశెట్టి నరసింహులు, చెన్న సతీష్, పల్లె రవి, మేడ అజయ్ కుమార్, వేముల శ్రీనివాస్, గుండ అనిల్ కుమార్, బానోత్ భాస్కర్ నాయక్, పిట్టల రమేష్, ఎం.ఎల్లయ్య, యు.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ ఐకాన్ అవార్డుకు కోట కుమార్ ఎంపిక



జ్యోతి నగర్ ఎన్టిపిసి, మే 15: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
అక్షర గోల్డ్, కేకే క్యాపిటల్స్ చైర్మన్ కోట కుమార్‌కు "యూత్ ఐకాన్ అవార్డు" ప్రకటించినట్లు స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ తెలిపారు. జూన్ 15న ప్రముఖుల చేతుల మీదుగా జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ఈ అ ఎా ం ్ ు డ న ు అందజేయనున్నట్లు వెల్లడించారు. సమాజ సేవలో కోట కుమార్ చేస్తున్న సేవలను గుర్తిస్తూ ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. కోట కుమార్ అక్షర స్కూల్స్‌ను స్థాపించి అనేక మంది పేద విద్యార్థులకు ఉచితంగా, తక్కువ ఫీజులతో విద్య అందిస్తున్నారని తెలిపారు. అలాగే ఇతర విద్యాసంస్థల్లో ఇంటర్, డిగ్రీ చదువుతున్న ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఫీజులు చెల్లించడం, పుస్తకాలు కొనిపించడం ద్వారా వారి భవిష్యత్తుకు అండగా నిలుస్తున్నారని చెప్పారు. అదేవిధంగా చలివేంద్రాల ఏర్పాటు, రక్తదాన శిబిరాలు నిర్వహించడం, సాంస్కృతిక మరియు కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమాలకు ఆర్థిక సహాయం చేయడం వంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని వివరించారు. పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు సహాయం చేయడం, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు ఆర్థికంగా అండగా నిలవడం వంటి మానవతా కార్యక్రమాల్లో కూడా కోట కుమార్ ముందుంటున్నారని తెలిపారు. సేవా తత్పరతతో సమాజానికి ఆదర్శంగా నిలుస్తూ అనేక మంది జీవితాల్లో సంతోషం నింపుతున్న కోట కుమార్‌ను యూత్ ఐకాన్ అవార్డుకు ఎంపిక చేయడం ఆనందంగా ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు.

## బండి భగీరథ ను అరెస్ట్ చేయాలని మాస్ లైన్ ఆందోళన




జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్లో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మైనర్ బాలికపై పోక్సో కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి భగీరథను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కేసు నమోదై రోజులు గడుస్తున్నా చర్యలు లేకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. బాధిత కుటుంబానికి రక్షణ కల్పించి, కేసును నిష్పక్షపాతంగా విచారించాలని కోరారు. రాజకీయ, ఆర్థిక ప్రభావాలతో కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి వెంకన్న, ఈసంపల్లి రాజేందర్, గొల్లపల్లి చంద్రయ్య, ఆడెపు శంకర్, కలవల రాయమల్లు, పుల్లూరి నాగభూషణం, చిలక రాజు, రాజయ్య, క్రాంతి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

- సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కె కనకరాజ్



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను అడ్డగోలుగా పెంచుతూ సామాన్య, మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తోందని సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కె కనకరాజ్ ఒక ప్రకటన లో ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని, పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను పెంచడం వల్ల సామాన్య ప్రజల తోపాటు హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, చిన్న, చిన్న వ్యాపారులపై పెను భారం పడుతుందని అన్నారు. పెట్రో ధరలు పెరగడం వలన నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని అన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు తగ్గుతున్నా,అట్టి ప్రయోజనాన్ని ప్రజలకు అందించకుండా కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చడమే ధ్యేయంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పనిచేస్తున్నదని విమర్శించారు. ఇప్పటికే గ్యాస్ కోరతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలపై పెట్రోల్ డీజిల్ ధరల రూపంలో మరో భారాన్ని మోపారని ఆయన ధ్వజమెత్తారు. పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించి, పాత ధరలను పునరుద్ధరించిపేద ప్రజలపై భారం పడకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలనీ,కేంద్రం తన నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోకపోతే సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను వేగవంతంగా, పారదర్శకంగా పరిష్కరించే విధంగా సేవలు అందించాలి: పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ డీసీపీ బి. రామ్‌రెడ్డి వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం అంతర్గాం పోలీస్ స్టేషన్‌ను సందర్శించి తనిఖీలు నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న డీసీపీకి గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, రామగుండం సీఐ కృష్ణకుమార్, అంతర్గాం ఎస్ఐ వెంకట స్వామి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిశుభ్రత,పరిసరాల నిర్వహణ,రికార్డుల నిర్వహణ విధానం, సిబ్బంది విధి నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు.అలాగే పోలీస్ సిబ్బందితో పరేడ్ నిర్వహించి వారి పనితీరు,విధుల నిర్వహణపై సమీక్ష చేపట్టారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రధాన సమస్యలు, నమోదైన కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల పరిష్కార స్థితి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందితో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని తగిన సూచనలు చేశారు.ఈ సందర్భంగా డీసీపీ బి. రామ్‌రెడ్డి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పించాలని, బాధితుల సమస్యలను వేగవంతంగా, పారదర్శకంగా పరిష్కరించే విధంగా సేవలు అందించాలని సిబ్బందికి ఆదేశించారు.ప్రజల్లో పోలీస్ శాఖపై భరోసా, విశ్వాసం,నమ్మకం పెంపొందించడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ప్రతి పోలీస్ అధికారి ప్రజలకు అందుబాటులో ఉండి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.

## పెంచిన డీజీల్ పెట్రోల్ ధరలను కేంద్రం వెంటనే తగ్గించాలి

- **ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొంపెల్లి సురేందర్ రావు**

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -15(అక్షరం న్యూస్ )



పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలను కేంద్రం వెంటనే తగ్గించాలని ముస్తాబాద్

మండల బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బొంపెల్లి సురేందర్ రావు డిమాండ్ చేశారు శుక్రవారం ఆ పార్టీ కార్యాలయం లో మాట్లాడుతూ : లీటర్ డిజిల్ పెట్రోల్ పైన రు.3 రూపాయల పైన ధరను పెంచడాన్ని మండల బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు ఇది రవాణా ఖర్చులు మరియు నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు ఇంధన ధరల్ని పెంచి సామాన్యుడి జేబుపై భారం పెంచాయన్నారు .ప్రజలందరు బీజేపీ నిజస్వరూపాన్ని గమనించలని,12 సంవత్సరాల క్రితం ప్రజల్లోకి వచ్చేముందు - విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని తెస్తానని చెప్పిన మోడీ 12 సంవత్సరాలప్రధాని పదవిలో ఉన్న, ఎందుకు ఈ విషయం ఆలోచించడం లేదని ప్రశ్నించారు మోడీ భారత ప్రజలకు సమాధానం చెప్పాలని వెంటనే సామాన్య మధ్య తరగతి ప్రజల పైన ఈ పెరుగుదల పెను బారాన్ని మేపుతుంది కావున.వెంటనే పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు .5 రాష్ట్రాలలో ఎన్నికలు ముగియగానే అన్ని పెంచాలనే మీ ఆలోచనలను ప్రజలు గమనిస్తున్నారని,మీ ప్రభుత్వం పైన బీఆర్ఎస్ పార్టీ ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడుతామని, ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు

## తాగునీటి కోసం ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదు..

- ప్రతి ఇంటికి ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా..
- తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 15 తల్లాడ ( అక్షరం న్యూస్)

తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ ప్రజలు తాగునీటి కోసం ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి ఇంటికి ప్రతి వీధికి ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్లు తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి తెలిపారు. శుక్రవారం తల్లాడ పంచాయతీలో తాగునీటిని ట్యాంకర్ల ద్వారా ప్రతి వీధికి తరలిస్తూ ప్రజలకు నీటిని అందిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిషన్ భగీరథ నీరు రాకపోయినప్పటికీ పంచాయతీలో మూడు ట్యాంకర్ల ద్వారా ప్రజలకు తాగునీరు అందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి ఇంటికి నీరు వస్తాయని ఎటువంటి ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదన్నారు. వేసవికాలం నేపథ్యంలో నీటి కొరత ఉందని, ప్రజలు కూడా నీటిని పొదుపుగా వాడుకోవాలి సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఈవో శ్రీహరికృష్ణ, గ్రామ పంచాయతీ వర్కర్లు సురేందర్ రెడ్డి, చాంద్, మహంకాళీ కృష్ణ, చలిగంజి వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## నార్కోటిక్ స్నిఫర్ డాగ్‌తో బస్టాండ్, బస్సులు,పార్సిల్ కేంద్రాల్లో గోదావరిఖని వన్‌టౌన్ పోలీసుల విస్తృత తనిఖీలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బస్టాండ్ ప్రాంతం,కార్గో పార్సిల్ కేంద్రాలు,దుకాణాలు, పాన్ షాపులతో పాటు పలు బస్సుల్లో కూడా గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, నార్కోటిక్ వింగ్ ఇన్‌స్పెక్టర్ ఎం. రాజ్‌కుమార్ సమన్వయంతో శుక్రవారం నార్కోటిక్ స్నిఫర్ డాగ్ సహాయంతో విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ గంజాయి సరఫరా, వినియోగాన్ని నియంత్రించడమే లక్ష్యంగా ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నామని, నార్కోటిక్ స్నిఫర్ డాగ్‌లతో కూడా ప్రత్యేక తనిఖీలు చేపడుతున్నామని తెలిపారు. తనిఖీలలో బీహార్‌కు చెందిన ఓ వ్యక్తి వద్ద ఉన్న బ్యాగ్ దగ్గరకు స్నిఫర్ డాగ్ వెళ్లి వాసన చూడడంతో అతడిని తనిఖీ చేయగా, బ్యాగ్‌లో పొగాకు (తంబాకు) ప్యాకెట్ లభించింది.ప్రభుత్వం నిషేధించిన గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్నా,విక్రయిస్తున్నా ప్రత్యేక శిక్షణ పొందిన ఈ డాగ్ క్షణాల్లో గుర్తించే సామర్థ్యం కలిగి ఉందని పేర్కొన్నారు.ఎవరైనా గంజాయి,మత్తు పదార్థాలు, చిన్నపిల్లలకు మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్లు,గుట్కా, సిగరెట్లు వంటి నిషేధిత వస్తువులు విక్రయించిన పక్షంలో కఠినచర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ హెచ్చరించారు.





బస్టాండ్‌లో ఉన్న ప్రయాణికుల బ్యాగులు, అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులను తనిఖీ చేశారు. అనుమానాస్పద వ్యక్తుల వివరాలను సేకరించారు. గంజాయి,మత్తు పదార్థాలు బస్సులు, రైల్వే మార్గాలు, ప్రైవేట్ వాహనాలు, కార్ల ద్వారా తరలిస్తున్నారని తెలిపారు. ప్రయాణికులు బస్సులు,రైళ్లలో ప్రయాణించే సమయంలో ఎవరైనా అనుమానాస్పదంగా బ్యాగులతో కనిపించినా,మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్నట్లు సమాచారం తెలిసినా వెంటనే స్థానిక పోలీసులకు లేదా తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో టోల్ ఫ్రీ నంబర్ 1908 లేదా డయల్ 100కు సమాచారం అందించాలని కోరారు.సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా తమ భవిష్యత్తును కాపాడుకోవాలని సూచించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నార్కోటిక్ టీమ్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది,నార్కోటిక్ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆహా ఆవకాయ... పల్లెల్లో మామిడి ఘుమ ఘుమలు.....

- పచ్చళ్లతో బీజీ..
- మామిడికాయలకు డిమాండ్....

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -15(అక్షరం న్యూస్ )

మాగాయే మహా పచ్చడి ,పెరుగేస్తే మహత్తరి ,అదివేస్తే అడ్డవిస్తరి ,మానీయా మహా సుందరి.అన్నారండి పెద్దలు . మాగాయ రుచి మహా గొప్పది . ఏ కూరలు చేసే ఓపిక లేనప్పుడు , పెరుగన్నం లో మాగాయ కలుపుకుని తిన్నామనుకోండి , గిన్నెడన్నమూ ఒక్కరికి కూడా సరి పోదు !ఆవకాయను చూస్తే ఎవరికైనా మనసు గతి తప్పుతుంది. ముద్దపప్పుతో కలిపేసుకోవాలనో... పెరుగన్నంలోకి చేర్చుకొని తినాలనే నోరూరుతుంది. పచ్చళ్ల సీజన్ ప్రారంభమైంది. , . ఎండుమిర్చి కారం పొడులతోపాటు ఆవకాయ పచ్చడి పెడుతున్నారు

### సద్ది మూటలో' బంధం '

ఆవకాయ పచ్చడితో ప్రతి కుటుంబానికీ అవినాభావ సంబంధం ఉంటుంది. ఆస్తులు ఉన్నా... లేకపోయినా ఆవకాయను రుచి చూడాలని అందరికీ ఉంటుంది. వ్యవసాయ కుటుంబాలకు చెందినవారైతే ఏడాదికి సరిపడా పచ్చళ్లు తయారుచేసుకొని జార్‌లలో నిలువచేసి పెట్టుకుంటారు. పొలం పనులకు వెళ్లే సమయంలో సద్దిమూటలో ఆవకాయ పచ్చడి ఉండాల్సిందే. ఒక్కోసారి కూరగాయలు వండుకోలేని పరిస్థితిలో పచ్చడితో గడిపేస్తుంటారు. ఉన్నత వర్గాల్లో సైతం ఎన్నిరకాల కూరగాయలు ఉన్నా తోడుకు ఏదో ఒక ఆవకాయపచ్చడి ఉండాల్సిందే. పచ్చళ్ల తయారీకి మామిడి కాయలతో పాటు కారంపొడి, ఉప్పు, పల్లినూనె, ఆవాలు, మెంతులు, ఎల్లిపాయలు, పసుపు వినియోగిస్తారు



### .సంవత్సరము పాటు నిల్వ ఉండేలా..

ఆవకాయ పచ్చళ్లు తయారుచేసుకొని ఏడాదిపాటు ఉండేలా జార్లలో నిల్వ చేస్తారు. మామిడికాయలు పీచుకట్టిన తర్వాత పచ్చళ్ల కోసం అమ్ముతుంటారు. ఇండ్లలో మామిడికాయ పచ్చళ్లను రకారకాలుగా పెట్టుకుంటారు. అల్లం ఆవ, ఉప్పావ, తొక్కు, తియ్యటితొక్కు, మెంతి ఆవ .... ఇలా రకరకాల ఆవకాయలను పెట్టుకుంటారు. కొత్తగా ఆవకాయ పచ్చడి పెట్టాలనుకునే వారికి అన్ని సిద్ధంగా ఉంటున్నాయి. మార్కెట్‌లో సైతం మామిడికాయలను ముక్కలుగా నరికి ఇస్తున్నారు.కాయ ఒక్కింటికి రు 5రూపాయలు.ఒక్కో కాయకు మూడు , నాలుగు రూపాయల చొప్పున కట్ చేసినందుకు చార్జీలు వసూలు చేస్తున్నారు.మాది వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబం. మేము పొద్దున లేస్తూనే పొలానికి వెళ్తాం. ఇంటి పనులు చాలా ఉంటాయి. దీంతో అన్నం వండుకొని ఆవకాయ పచ్చడి వేసుకొని పొలానికి చద్ది తీసుకెళ్తాం. ఏదీ ఉన్నా లేకున్నా... తొక్కు పచ్చళ్లు ఇంట్లో ఉండాల్సిందే. ఇండ్లలో తొక్కుపచ్చళ్లు పెట్టే సమయంలో ఒకరికొకరం సాయం చేసుకుంటాం.దేవి, రైతు, ముస్తాబాద్

## కార్మిక, కర్షక,శ్రమజీవులు,పారిశుధ్య కార్మికులకు అండగా పల్లా కిరణ్...

- ఘనంగా పల్లా రన్వీర్ జాన్ రాములు జన్మదిన వేడుకలు..
- పారిశుద్ధ కార్మికులకు దుస్తులు పంపిణీ ఘన సన్మానం..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 15( అక్షరం న్యూస్)

స్వర్గీయ కీ.శే. పల్లా జాన్ రాములు మనవడు, పల్లా కిరణ్ కుమార్ కుమారుడు, పల్లా రన్వీర్ జాన్ రాములు జన్మదిన రోజున పారిశుధ్య కార్మికుల (మున్సిపల్ వర్కర్స్) కు శాలువాలతో సన్మానం. కార్మికులకు చీరలు, ప్యాంట్ షర్ట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరంలోని వివిధ డివిజన్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు 70 మందికి పైగా పాల్గొన్నారు. అందరికీ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు, అనంతరం దుస్తులు పంపిణీ చేసి, వారి మధ్యనే బర్త్ డే కేక్ కట్ చేసి, పల్లా కిరణ్ కుమారుడు పల్లా రన్వీర్ జాన్ రాములు పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పల్లా కిరణ్ మాట్లాడుతూ తన కుమారుడు పుట్టినరోజును హంగు, ఆర్భాటాలతో జరుపుకోవడం ఇష్టం లేక, నిత్యం ప్రజల కోసం ఎండనక, వాననక చెత్త కుప్పల్లో, మురికి కాలువల్లో, రోడ్లపై పనిచేస్తూ నిత్యం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుధ్య కార్మికులకు చిరు సత్కారం చేసి, చిరు కానుక ఇచ్చి, వారి మధ్యలో ఈ పుట్టినరోజును జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేశామని తెలియజేశారు.గత 20 సంవత్సరాలుగా వివిధ వర్గాల ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు ఉదాహరణకు సంవత్సరానికి 2 రెండు సార్లు ఉచిత మోగా వైద్య శిబిరం నిర్వహించుట, కరోనా సమయంలో 3000 మందికి మామిడికాయ పచ్చడి పంపిణీ, ప్రైవేటు టీచర్స్ మరియు పేదలకు బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ, వరదల సమయంలో నిత్యం అందుబాటులో ఉంటూ వరద బాధితులకు ఆహారం, నీరు, నిత్యవసర సరుకులు మరియు బట్టలు పంపిణి ఇలా అన్ని వర్గాల ప్రజలకు అనేక సందర్భాల్లో అన్న దానాలు, నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు ప్రాథమిక మరియు ఉన్నత విద్య కొరకు ఆర్థిక సహాయం. వృద్ధులకు, వికలాంగులకు, మహిళలకు, అనాథ బాలబాలికలకు మరియు యువతకు నిత్యం అనేక విధాలుగా అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తు అండగా ఉండడం సంతోషంగా ఉన్నదని వ్యక్తం చేశారు.





## రామగుండం సీఐ కృష్ణ కుమార్ కు ఘన సన్మానం

- బీసీ సంఘం నేతలతో సీఐ కృష్ణ మర్యాదపూర్వక భేటీ



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 15 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ లో సి ఐ కృష్ణ కుమార్ ని శుక్రవారం బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంథని రఘు, పలువురు ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సిఐ కృష్ణ ని శాలువాతో కప్పి పుష్పగుచ్చాలు ఇచ్చిఘనంగా సన్మానించారు.శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర.ఈ సందర్భంగా బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంథని రఘు మాట్లాడుతూ.రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం,ప్రజలకు రక్షణ కల్పించడంలో సీఐ కృష్ణ కరీంనగర్లో అందినా సేవలు అభినందనీయమని, రామగుండం లో కూడా అదే విధంగా అందించాలని కొనియాడారు.పోలీస్ శాఖ పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతూ, ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను అమలు చేయడంలో ఆయన ముందున్నారని పేర్కొన్నారు.అంకితభావానికి నిదర్శనం నిరంతరం విధుల్లో నిమగ్నమై ఉంటూ, రామగుండం కి వచ్చి రాగానే సమస్యాత్మక ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంలో సీఐ కృష్ణ చూపే చొరవ అద్భుతమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి రాష్ట్ర బిసి పేరడేసన్ ఎక్స్ డైరెక్టర్. మంథని లక్ష్మణ్ బతుకమ్మ ఛానల్ రిపోర్టర్ కంది నాగరాజు.బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బులగం రవీందర్ గౌడ్,ఏ.వెంకట్ రెడ్డి, కాసుల పూరి సాగర్ మంథని సాత్విక్ బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంథని రఘు మంథని రఘు తదితరులు పాల్గొన్నారు. తమను సాదరంగా ఆహ్వానించి, ప్రజా సమస్యల పట్ల సానుకూలంగా స్పందించినందుకు వారు ధన్యవాదాలు తెలిపారు.

## మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ

- 32వ డివిజన్లో ఘనంగా చీరల పంపిణీ కార్యక్రమం
- కార్పొరేటర్ తోట మమత కుమారస్వామి



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీ 32వ డివిజన్‌లో మహిళల ఆనందోత్సాహాల మధ్య ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ తోట మమత కుమారస్వామి ముఖ్య అతిథిగా హాజరై గ్రూపు మహిళలకు చీరలను అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మహిళల ఆర్థికాభివృద్ధికి, కుటుంబ సంక్షేమానికి ఎంతో దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి మహిళ ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఆర్పీలు, గ్రూపు మహిళలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పదవ తరగతి పరీక్షల లో అత్యధిక మార్కులు.. సాధించిన విద్యార్థులను సన్మానించిన సర్పంచ్, ఉప సర్పంచ్ , గ్రామస్తులు,



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 15 తల్లాడ (అక్షరం న్యూస్)

పదవ తరగతి పరీక్షల లో అత్యధిక మార్కులుఎన్ లక్ష్మీ 571 వి ఉషశ్రీ 552 పి అక్షయ 541 యామిని సత్య శ్రీ 536, ఈ నందిని 535, ఎస్ సాయి 514 మార్కులు ఎన్ అయ్యప్ప 504 ఎన్ గిరి ప్రకాష్ 500 , సాత్విక్ 508, మార్కులుఅంజినాపురం విద్యార్థులు సాధించారు, :వారిని అంజినాపురం సర్పంచ్ రాధ కృష్ణయ్య ,ఉపసర్పంచ్ కేతినేని చలపతిరావు, వారు విద్యార్థులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉప సర్పంచ్ మాట్లాడుతూ..విద్యార్థులు కష్టంగా, కాదు ఇష్టంగా చదివితే మీ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోధించుతారని అన్నారు. అలాగే మీ తల్లిదండ్రుల కష్టం వృధా చేయకుండా ఉన్నత చదువులు చదువుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులకు బుక్స్, డిక్షనరీ లు బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, కిన్నెర వెంకటేశ్వరావు, కేతినేని వెంకట్రామారావు , కేతినేని నరేష్ , వాసం సత్యం , అనుమోలు కృష్ణయ్య, చందా శ్రీనివాస్ , తెల్లబోయిన మంగమ్మ , పాలవెల్లి సత్యవతి , అంకోలు కృష్ణ , బానోతు రామోజీ , అంకోలు జోగయ్య , సాయినేని రామారావు , అంకోలు వెంకన్న , పాముల ముత్యాలరావు , నల్లగొర్ల నరసింహ ,గోపి, ప్రవీణ్, మహేష్, ప్రకాష్, ఉపేంద్ర, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి ముఠా అరెస్ట్

## 12 కిలోల గంజాయి, కారు, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సరఫరా చేస్తున్న ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఏసీపీ రమేష్ తెలిపారు. శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన కేసు వివరాలను వెల్లడించారు.ఒడిశా రాష్ట్రం నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా గంజాయి తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో ఎన్టీపీసీ మెటీరియల్ గేట్ సమీపంలో పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఒడిశా నంబర్ గల మారుతి సుజుకి సెలెరియో వీఎక్స్ఐ కారు (ఒణ34 దీ 6643)ను తనిఖీ చేయగా కారులో 12 కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించారు.పోలీసులు వెంటనే కారులో ఉన్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా గంజాయి అక్రమ రవాణా చేస్తున్నట్లు అంగీకరించినట్లు తెలిపారు. అరెస్టు చేసిన నిందితులు ములుగు జిల్లాకు చెందినవారిగా పోలీసులు వెల్లడించారు.

అరెస్టు అయిన నిందితులు:

రాజేష్ కుమార్ నాయక్ (35)

ఎస్‌కే సమీర్ (34)

చేతన్న మాడి (41)

గౌతమ్ రాయ్ (28)

హిరిధర్ రంజన్ దాస్ (34)

నిందితుల వద్ద నుంచి 12 కిలోల గంజాయి, మారుతి సుజుకి సెలెరియో కారు, మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ తెలిపారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.6 లక్షలు ఉంటుందని పేర్కొన్నారు.నిందితులపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ దాడిలో ఏసీపీ రమేష్ ఆధ్వర్యంలో సీఐ కృష్ణ కుమార్, ఎస్ఐ ఉదయ్ కిరణ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైరాలో 64 లక్షల విలువ చేసే 128 కేజీల గంజాయి పట్టివేత

- బ్యాగులతో అక్రమంగా తరలిస్తున్న ముగ్గురు..
- నిందితులను పట్టుకున్న వైరా పోలీసులు ..
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన వైరా ఏసిపి సారంగపాణి..




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 15/ వైరా (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు సోమవరం గ్రామ సమీపంలోని గ్రీన్‌ఫీల్డ్ హైవే రహదారిపై పోలీస్ చెక్ పోస్ట్ వద్ద వైరా పోలీసుల తనిఖీలు నిర్వహించగా ఒరిస్సా నుండి తమిళనాడుకు అక్రమంగా 64 లక్షల విలువ గల 128 కేజీల గంజాయి బ్యాగులతో తరలిస్తున్న ముగ్గురు అంతరాష్ట్ర నిందితులను వైరా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మనుయాల్ బొత్రా(22), చిటికెల సన్యాసినాయుడు(25), కేలో లక్ష్మణ్(24) అనే ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు వైరా ఏసిపి సారంగపాణి పోలీస్ స్టేషన్ లో మీడియా సమావేశం నిర్వహించారు ఆయన వెంట సిఐ వెంకటప్రసాద్ ఎస్సై పుష్పాల రామారావు ఉన్నారు ఈ సందర్భంగా ఏసీపీ సారంగపాణి మాట్లాడుతూ వైరా మధిర తదితర ప్రాంతాలలో డ్రగ్స్ సరపర డ్రగ్స్ వినియోగం పై కట్టుదిట్టమైన చర్యలు తీసుకునే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర పోలీస్ డిజిపి సీవీ ఆనంద్ ఉత్తర్వులు మేరకు ఖమ్మం సీపీ సునీల్ దత్త ఆదేశాల మేరకు నిరంతరం నిఘా ఏర్పాటు చేస్తూ గ్రీన్ ఫీల్డ్ హైవేపై చెక్ పోస్ట్ ఏర్పాటు చేయటం జరిగింది అదేవిధంగా పెట్రోలింగ్ కూడా నిర్వహించడం జరుగుతుంది నిఘా తోపాటు అన్ని పోలీస్ స్టేషన్లో సమాచార వ్యవస్థ ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలిపారు వైరా పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ పుష్పాల రామారావు వెహికల్ తనిఖీ చేస్తూ ఉండటంతో అనుమానాస్పదంగా ఐదు బ్యాగులు పట్టుకొని ముగ్గురు వ్యక్తులు కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకొని ప్రశ్నించడంతో ఐదు బ్యాగులలో 64 లక్షల విలువ చేసే 128 కేజీల ఎండు గంజాయిని ఒరిస్సా మల్కాజ్గిరి నుండి తమిళనాడు ప్రాంతాలలో రవాణా చేసే ఉద్దేశంతో వేలుతుండటంతో పట్టుకోవడం జరిగిందని తెలిపారు. ముగ్గురు నిందితులతో పాటు ఇంకో ఇద్దరు ప్రమేయం కూడా ఉందని తెలిసింది వారి సమాచారం కూడా తెలుసుకోవడం జరుగుతుందని తెలిపారు వైరా మధిర ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ సరఫరా మరియు రవాణా చేసే వ్యక్తుల పట్ల కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు మీ పరిసర ప్రాంతాల్లో ఎక్కడైనా డ్రగ్స్ వినియోగం జరుగుతుందని తెలిస్తే మీ దృష్టికి వస్తే పోలీసులు సమాచారం తెలియజేయాలని తెలిపారు.



## “బ్రతకాలని ఉంది... మమ్మల్ని కాపాడండి”

- నేలకొరిగిన చెట్ల ఆవేదన
- సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌లో చెట్ల పరిరక్షణపై రైతుల ఆందోళన



సూర్యాపేట మే 15,(అక్షరం న్యూస్ ) :

పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో నేలకొరిగిన చెట్లు ఇప్పుడు ప్రతి ఒక్కరినీ ఆలోచనలో పడేస్తున్నాయి. “మాకు ఇంకా బ్రతకాలని ఉంది... మమ్మల్ని కాపాడండి...” అంటూ అవి మూగగా వేడుకుంటున్నట్లుగా కనిపిస్తున్నాయని స్థానిక రైతులు, పర్యావరణ ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతిని కాపాడాలనే ఉద్దేశంతో ఎంతో ప్రేమగా నాటిన మొక్కలు, సంవత్సరాల పాటు పెరిగి ఇప్పుడు ప్రజలకు ప్రాణవాయువు, చల్లని నీడ అందిస్తున్న సమయంలో గాలి దుమారానికి నేలకొరిగి జీవన్మరణ పోరాటం చేస్తున్నాయి.

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌లో పర్యావరణ పరిరక్షణలో భాగంగా గతంలో చిట్టడవి ఏర్పాటుకు పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. కాలక్రమేణా ఆ మొక్కలు పెద్ద చెట్లుగా ఎదిగి మార్కెట్‌కు వచ్చే రైతులకు, కార్మికులకు, వ్యాపారులకు ఎండ తీవ్రత నుంచి ఉపశమనం కల్పిస్తున్నాయి. పక్షులు, చిన్న జీవాలకు ఆశ్రయంగా నిలుస్తున్నాయి. ముఖ్యంగా వేసవి కాలంలో ఈ చెట్లు అందించే చల్లని నీడ, స్వచ్ఛమైన గాలి ఎంతో ఉపశమనాన్ని ఇస్తోంది.

అయితే ఇటీవల వీచిన బలమైన గాలులు, దుమారానికి చిట్టడవిలోని మూడు పెద్ద చెట్లు నేలకొరిగాయి. వేర్లు పూర్తిగా తెగిపోకపోవడంతో చెట్లు ఇంకా సజీవంగానే కనిపిస్తున్నాయి. కొమ్మలపై ఆకులు పచ్చగా ఉండటం, కొంత భాగం నేలకు ఆనుకుని ఉన్నప్పటికీ జీవం కోల్పోలేదని స్పష్టమవుతోంది. అయినప్పటికీ వాటిని తిరిగి నిలబెట్టే ప్రయత్నాలు ఇప్పటివరకు కనిపించకపోవడం పట్ల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

“మేము మనుషులకు ప్రాణవాయువు అందిస్తున్నాం... ఎండల్లో నీడనిస్తున్నాం... పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడుతున్నాం... అయినా మమ్మల్ని రక్షించే వారు లేరా?” అని చెట్లు ప్రశ్నిస్తున్నట్లుగా పరిస్థితి ఉందని పలువురు భావోద్వేగానికి గురయ్యారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకుని చెట్లను యథాస్థానంలో నిలబెట్టి, వేర్లకు మట్టిని బిగించి నీరు అందిస్తే అవి మళ్లీ సాధారణంగా పెరిగే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు.

ప్రస్తుతం వాతావరణ మార్పులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, కాలుష్య పరిస్థితుల్లో ప్రతి చెట్టు ఎంతో విలువైనదని పర్యావరణవేత్తలు సూచిస్తున్నారు. ఒక చెట్టు పెరగడానికి సంవత్సరాలు పడుతుందని, కానీ నిర్లక్ష్యం వల్ల క్షణాల్లో కోల్పోయే ప్రమాదం ఉంటుందని వారు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో చెట్ల సంఖ్య తగ్గిపోతున్న నేపథ్యంలో ఇప్పటికే పెరిగిన చెట్లను కాపాడటం అత్యంత అవసరమని అభిప్రాయపడుతున్నారు.

వ్యవసాయ మార్కెట్‌కు ప్రతిరోజూ వందలాది మంది రైతులు వస్తుంటారు. ఎండ తీవ్రతలో చెట్ల నీడ వారికి ఎంతో ఉపశమనం కల్పిస్తోందని రైతులు చెబుతున్నారు. ఇప్పుడు నేలకొరిగిన చెట్లను వెంటనే నిలబెట్టి సంరక్షించకపోతే అవి పూర్తిగా ఎండిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు, మార్కెట్ కమిటీ వెంటనే స్పందించి చెట్ల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

“చెట్లు ఉంటేనే జీవం ఉంటుంది... ప్రకృతిని కాపాడితేనే భవిష్యత్తు సురక్షితం అవుతుంది” అని రైతులు పేర్కొంటూ, నేలకొరిగిన చెట్లను కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# మే 31న ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్ష ఎన్నికలు



సూర్యాపేట మే 15(అక్షరం న్యూస్ ):

సూర్యాపేటలో ఆర్యవైశ్య మహాసభ పట్టణ కమిటీ అధ్యక్ష ఎన్నికలను ఈ నెల 31న స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరుగుతాయని పేర్కొన్నారు. పోటీ చేసే అభ్యర్థులు రూ.5 వేల డిపాజిట్ చెల్లించి పూర్తి వివరాలతో నామినేషన్ దాఖలు చేయాలని సూచించారు. ఓటర్లు ప్రభుత్వ గుర్తింపు కార్డు తీసుకురావాలని, సెల్ ఫోన్లు అనుమతించబోమని తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు, మాజీ జిల్లా అధ్యక్షులు కర్నాటి కిషన్, జిల్లా క్రమశిక్షణ సంఘం చైర్మన్ బండారు రాజా, జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, పట్టణ అధ్యక్షులు మంచాల రంగయ్య, నాయకులు తోట శ్యామ్ ప్రసాద్, రాచర్ల కమలాకర్, బొమ్మిడి లక్ష్మీనారాయణ, తప్పి గాంధి, గుండా శ్రీధర్, కొండా శ్రీనివాసరావు, విశ్రాంత ఉపాధ్యాయులు గుండా రమేష్, పి.వి. లక్ష్మీనారాయణ, దేవరశెట్టి జనార్ధన్, వనమాల వెంకటేశ్వర్లు, జల్లిగప్పు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ చేసిన సర్పంచ్ రవికుమార్



ఓదెల/ పెద్దపల్లి మే 15(అక్షరం న్యూస్ )

ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ చేసిన సర్పంచ్ పిట్టల రవికుమార్ ముదిరాజ్

ఈ సందర్భంగా రవికుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉండడం వల్ల కూలీలంతా జాగ్రత్తగా ఉండాలని ఎప్పటికప్పుడు మంచినీరు అందుబాటులో ఉంచుకొని పనిచేయాలని అదేవిధంగా ప్రతి ఒక్కరు ఒక ఓఆర్ఎస్ ప్యాకెట్ తమ వెంట ఉంచుకోవాలని అన్నారు ఎవరికైనా ఎలాంటి ఇబ్బంది కలిగిన వెంటనే సమాచారం అందించాలని అదేవిధంగా పని జరిగే ప్రాంతంలో కూలీలకు సరియైనటువంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు సర్పంచ్ రవికుమార్ ముదిరాజ్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కాలువల అమూల్య తో పాటు ఉపాధి హామీ కూలీలు తోపాటు తదితరులు పాల్గొన్నారు

# చలో అసెంబ్లీ ముట్టడి సందర్భంగా ముందస్తుగా ఉద్యమకారుల అరెస్టు



ఓదెల /పెద్దపల్లి మే 15(అక్షరం న్యూస్)

తెలంగాణ ఉద్యమకారులు చలో అసెంబ్లీ ముట్టడి పిలుపుతో మండలంలో ముందస్తుగా వివిధ గ్రామాలలో ఉన్న తెలంగాణ ఉద్యమకారులను ముందస్తుగా రాత్రి అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ. తెలంగాణ ఉద్యమకారులను కించపరిచే విధంగా నకిలీ తెలంగాణ ఉద్యమకారులు చలో అసెంబ్లీ పిలుపు ఇవ్వడం తో ప్రభుత్వం ముందస్తు చర్యలుగా మాలాంటి నిజమైన తెలంగాణ ఉద్యమకాలను అరెస్టు చేయడం సరి అయినటువంటి నిర్ణయం కాదని నిజమైన ఉద్యమకారులు ఎక్కడనైనా పిలుపునిస్తే లక్షలాదిగా తరలి వస్తారే తప్ప ఎవ్వరూ చలో అసెంబ్లీకి రాలేదని మరి దీనినీ కొంతమంది నకిలీ తెలంగాణ ఉద్యమకారులు ఇళ్లల్లో కూర్చుని తన పబ్బం గడపడం కోసం వాట్సాప్ లలో మెసేజ్లు పెడుతున్నారని ఇలాంటి నకిలీ ఉద్యమకారుల వలన నిజమైన ఉద్యమకారులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని దీన్ని ప్రజలంతా గమనించాలని అదేవిధంగా ప్రభుత్వం కూడా దీన్ని గమనించి నకిలీ ఉద్యమకారులను అరెస్టు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు ఇలాంటి నకిలీ ఉద్యమకారులు ప్రభుత్వం దృష్టిలో నిజమైన తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం దృష్టిలో ఉద్యమకారులను చులకన చేసేందుకే ప్రయత్నం చేస్తున్నారని దయచేసి ఇలాంటి ప్రక్కనలు నమ్మి నిజమైన ఉద్యమకారులను ఇబ్బందికి గురి చేయకూడదని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో అరెస్టయినా ఉద్యమకారులు పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ పెద్దపెల్లి జిల్లా ఆర్ఎంపీపీ ఎంపీ విభాగం జిల్లా అధ్యక్షులు ఆళ్ల శ్రీనివాసరెడ్డి జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కోఆర్డినేటర్ చర్లపల్లి సురేష్ గౌడ్ మండల అధ్యక్షులు సాతూరి రాజేశం జిల్లా ఉపాధ్యక్షులు వేయిగండ్ల తిరుపతి వేయిగండ్ల వెంకట్రాజం మాచర్ల రవీందర్ గౌడ్ అక్కల సుధాకర్ పల్లె కుమారస్వామి ఉడుత రాజయ్య ఇట్ట వేణి ఎల్లయ్య రామినేని కుమారస్వామి గుండమల్లయ్య వేల్పుల సదాశివ్ తోపాటు పలువురు ఉన్నారు

# సమాజంలో విజ్ఞానానికి ఉన్న విలువలను వెలకట్టలేము





## జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మే 15: గ్రంథాలయాలు విజ్ఞాన భండగరాలని...పుస్తకపఠనంతో మరింత విజ్ఞానం సమకూరనుందని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు అన్నారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా లై బ్రరీస్ దహర్ట్ ఆఫ్ న్యాలెడ్జ్ (లైబ్రరీ డే) ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో శుక్రవారం జరిగిన పుస్తకపఠన కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులతో పాటు యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాల్సిన అవశ్యకత గురించి వివరించారు సమాజంలో విజ్ఞానానికి ఉన్న విలువలను వెలకట్టలేమని. విద్యతో సమకూరనున్న విజ్ఞానంతో సాధ్యంకానిది ఏది లేదన్న విషయంను ప్రతి ఒక్కరు గుర్తించి అత్యాదునిక పరిజ్ఞానంతో కూడిన నవ సమాజ స్థాపనకు అంకిత భావంతో కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి డి.ధనలక్ష్మి. ఉప సర్పంచ్ యాకయ్య, లింగమూర్తి, గాదె మహేందర్ రెడ్డి, మేకల నరేందర్, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పుల్లే కదా అని వస్తే పుటుక్కు మనుడే





## సందర్శించి సంగతి మరచితిరి

ఓదెల/ పెద్దపల్లి మే 15(అక్షరం న్యూస్)

ఓదెల మండల కేంద్రంలో ఓదెల నుండి కనగర్తికి వెళ్లే ప్రధాన రహదారి ఓదెల. ఒర్రగడ్డ సమీపంలో వర్ధకాలువపై కల్వర్టు నిర్మించారు ఆ కల్వర్టు మధ్యలో సంవత్సరం క్రితం రోడ్డు మధ్యలో పెద్ద కల్వర్టుపై కట్టిన స్లాప్ విరిగిపోయి పెద్ద గుంత ఏర్పడింది నడిరోడ్డుపై గుంత ఉండడంతో ప్రయాణికులకు ప్రమాదకరంగా ఉంది ఆ విషయం పత్రికల్లో ప్రచురించినప్పుడు వెంటనే దానిపై చర్యలు తీసుకొని నూతన బ్రిడ్జి నిర్మాణం కడుతున్నామని నాయకులు కొలతలు తీసి హడావుడి చేశారు కానీ ఇప్పటివరకు ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే ఉన్నది. ఏదైనా అనుకోని పెద్ద ప్రమాదం జరిగితే తప్ప అధికారులు దీనిపై చర్య తీసుకునే పరిస్థితి కనబడుటలేదు సమస్య ఇంత ప్రమాద కరంగా మారిన రహదారి ఆదమరిస్తే అంతే సంగతులు అనే విధంగా నడిరోడ్డులు పెద్ద రంధ్రం పడిన కనీసం మరమ్మత్తు కూడా చేయకుండా దానిపై కొన్ని చిన్న చిన్న కట్టెలు వేసి మామ అనిపించి వదిలేసారే తప్ప దాని పరిష్కరించే నాధుడే లేదని ప్రయాణికులు గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, రాత్రి అనక పగలనక అదే దారి వెంట ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులు కూడా ఇదే దారిన పొద్దున సాయంత్రం వెళుతుంటారని అంతే కాకుండా అనేకమంది రైతులు తమ పొలాల కాడికి ఇదే దారిలో వెళుతూ ఉంటారు గతంలో ఒక కారు కూడా అందులో పడ్డట్టు ఒక మనిషికి తీవ్రంగా గాయాలైనట్టు సమాచారం ప్రయాణికుల ప్రాణాల మీద ప్రభుత్వాలకు గాని నాయకులకు గాని ఇంత నిర్లక్ష్యమాని కొంతమంది ప్రయాణికులు విమర్శలు చేస్తున్నారు ప్రమాదకరంగా మారిన దీన్ని చూసి కనీసం ఏ నాయకుడైనా స్పందించకపోవడం చాలా బాధాకరమని అంతే కాకుండా నడిరోడ్డుపై రంధ్రం పడడంతో భయానక వాతావరణం ఏర్పడుతుందని అదేవిధంగా ఒకపక్క సైడ్ వాల్ కూడా కూలిపోయి ప్రమాదకరంగా ఉందని. ఏ మాత్రం నిర్లక్ష్యం గా ఉన్నా రంధ్రాన్ని తప్పించే క్రమంలో సైడ్ గోడ పోవడంతో సడన్గా కాలంలో పడి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని ఇప్పటికైనా వెంటనే అధికారులు దీనిపై స్పందించి రక్షణ చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు వాహనదారులు ప్రయాణికులు కోరుతున్నారు

# ఎన్టీపీసీ రామగుండంలో హెచ్ఆర్ కార్యక్రమాల సమీక్ష



## సీఏజీఎం(హెచ్ఆర్) ఎస్.ఎన్. పాణిగ్రాహి పర్యటన

జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టీపీసీ రామగుండం ఉ తెలంగాణ ప్రాజెక్టులను సీఏజీఎం(హెచ్ఆర్) ఉత్తర, దక్షిణ ప్రాంత హెచ్ఆర్ ప్రాంతీయ అధిపతి ఎస్.ఎన్. పాణిగ్రాహి సందర్శించి హెచ్ఆర్ కార్యక్రమాలు, ఉద్యోగుల సంక్షేమ చర్యలు, సామాజిక అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ పర్యటనలో సంస్థ ప్రజాకేంద్రిత అభివృద్ధి, ఉద్యోగుల భాగస్వామ్యం, పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించింది. పర్యటనలో భాగంగా అనంత్ శక్తి వద్ద మొక్కలు నాటే కార్యక్రమంలో సీఏజీఎం(హెచ్ఆర్) పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణకు ఎన్టీపీసీ కట్టుబాటును ప్రతిబింబించే ఈ కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. అనంతరం గర్ల్ ఎంపవర్‌మెంట్ మిషన్ (జీఈఎం) కార్యక్రమాన్ని సందర్శించి, బాలికల సమగ్ర అభివృద్ధి, సాధికారత కోసం చేపడుతున్న చర్యలను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు అధిపతి, ఈడీ(ఆర్అండ్‌టీ) చందన్ కుమార్ సమంతాతో వివిధ హెచ్ఆర్, పరిపాలనా అంశాలపై సీఏజీఎం(హెచ్ఆర్) చర్చలు జరిపారు. రామగుండం కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటు చేసిన వెండింగ్ మెషీన్‌ను ఈడీ(ఆర్అండ్‌టీ) చందన్ కుమార్ సమంతా, సీఏజీఎం(హెచ్ఆర్) సమక్షంలో ప్రారంభించారు. పర్యటనలో హెచ్ఆర్ అధికారులు, యువ అధికారులు, బీఎంఎస్ యూనియన్, ఐఎన్‌టీయూసీ యూనియన్, నియర్ అసోసియేషన్, ఎస్సీ-ఎస్టీ అసోసియేషన్ ప్రతినిధులతో సీఏజీఎం(హెచ్ఆర్) సమావేశమై వారి సేవలను అభినందించారు. ఉద్యోగుల మధ్య సత్సంబంధాలు, జట్టుగా పనిచేసే సంస్కృతిని మరింత బలోపేతం చేయాలని సూచించారు. చివరిగా జీఈఎం కార్యక్రమంలో పుట్టినరోజు వేడుకలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఎన్టీపీసీ సీఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా బాలికల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత పెంపొందుతోందని అధికారులు తెలిపారు.

ఈ పర్యటన ద్వారా ఎన్టీపీసీ రామగుండం ఉద్యోగుల సంక్షేమం, సామాజిక అభివృద్ధి, ప్రజాకేంద్రిత పరిపాలనకు ప్రాధాన్యత ఇస్తోందని మరోసారి స్పష్టమైంది. రామగుండం ఉ తెలంగాణ ప్రాజెక్టులను సీఏజీఎం(హెచ్ఆర్) మరియు ఉత్తర, దక్షిణ ప్రాంత హెచ్ఆర్ ప్రాంతీయ అధిపతి ఎస్.ఎన్. పాణిగ్రాహి సందర్శించి హెచ్ఆర్ కార్యక్రమాలు, ఉద్యోగుల సంక్షేమ చర్యలు, సామాజిక అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ పర్యటనలో సంస్థ ప్రజాకేంద్రిత అభివృద్ధి, ఉద్యోగుల భాగస్వామ్యం, పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించింది. పర్యటనలో భాగంగా అనంత్ శక్తి వద్ద మొక్కలు నాటే కార్యక్రమంలో సీఏజీఎం(హెచ్ఆర్) పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణకు ఎన్టీపీసీ కట్టుబాటును ప్రతిబింబించే ఈ కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. అనంతరం గర్ల్ ఎంపవర్‌మెంట్ మిషన్ (జీఈఎం) కార్యక్రమాన్ని సందర్శించి, బాలికల సమగ్ర అభివృద్ధి, సాధికారత కోసం చేపడుతున్న చర్యలను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు అధిపతి, ఈడీ(ఆర్అండ్‌టీ) చందన్ కుమార్ సమంతాతో వివిధ హెచ్ఆర్, పరిపాలనా అంశాలపై సీఏజీఎం(హెచ్ఆర్) చర్చలు జరిపారు. రామగుండం కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటు చేసిన వెండింగ్ మెషీన్‌ను ఈడీ(ఆర్అండ్‌టీ)



చందన్ కుమార్ సమంతా, సీఏజీఎం(హెచ్ఆర్) సమక్షంలో ప్రారంభించారు. పర్యటనలో హెచ్ఆర్ అధికారులు, యువ అధికారులు, బీఎంఎస్ యూనియన్, ఐఎన్‌టీయూసీ యూనియన్, నియర్ అసోసియేషన్, ఎస్సీ-ఎస్టీ అసోసియేషన్ ప్రతినిధులతో సీఏజీఎం(హెచ్ఆర్) సమావేశమై వారి సేవలను అభినందించారు. ఉద్యోగుల మధ్య సత్సంబంధాలు, జట్టుగా పనిచేసే సంస్కృతిని మరింత బలోపేతం చేయాలని సూచించారు. చివరిగా జీఈఎం కార్యక్రమంలో పుట్టినరోజు వేడుకలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఎన్టీపీసీ సీఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా బాలికల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత పెంపొందుతోందని అధికారులు తెలిపారు.

ఈ పర్యటన ద్వారా ఎన్టీపీసీ రామగుండం ఉద్యోగుల సంక్షేమం, సామాజిక అభివృద్ధి, ప్రజాకేంద్రిత పరిపాలనకు ప్రాధాన్యత ఇస్తోందని మరోసారి స్పష్టమైంది.



# కోతుల దాడిలో వ్యక్తికి తీవ్ర గాయాలు





ఓదెల/పెద్దపల్లి మే15(అక్షరం న్యూస్)
ఓదెల మండలంలోని భీమవర పల్లి గ్రామంలో వ్యక్తిపై కోతులు దాడి తీవ్రమైన గాయాలు చేసిన సంఘటన చోటు చేసుకుంది స్థానిక వివరాలకు వెళ్తే భీమరిపల్లి గ్రామంలో బి మరి వెంకటస్వామి అనే వ్యక్తి తన ఇంటి మీద కోతులు రావడంతో ఇంటి బయటకు వచ్చి వాటిని బెదిరించే క్రమంలో మొత్తం కోతులన్నీ ఒకేసారి మీద పడి విపరీతమైనటువంటి గాయాలు చేశాయి అని వెంటనే అక్కడున్న వాళ్లు ఎంత కొట్టిన వెళ్లకపోవడం అదేవిధంగా అతనికి నెత్తిపై చేతులపై వీపుపై విపరీతమైనటువంటి గాయాలు కావడంతో అతను అపస్మరస్థితిలోకి వెళ్లినట్లు తెలిసింది వెంటనే అందరు కలిసి కోతులను తరిమేసి అతనికి కాపాడినట్టు అదేవిధంగా వెంటనే ప్రథమ చికిత్స చేయించాలని తెలిసింది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఏది ఏమైనా కోతుల బెడద ఎక్కువ కావడంతో రైతులు మరియు కల్లాలలో ఆరబోసుకున్న ధాన్యాన్ని విచ్చలవిడిగా ఎక్కడ పడితే అక్కడ పారబోసి ఇష్టం వచ్చినట్టు చేస్తూ ఉన్నాయని వాటిని ఏమన్నా అంటే మీద పడి కొరికే ప్రమాదం ఉందని అందరూ వాటిని చూసి భయపడే పరిస్థితి ఏర్పడిందని ఎండల్లో కూడా ఎగబడి ఇంట్లో ఉన్న వ్యక్తులను కూడా భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని వెంటనే అధికారులు వీటిపై తగిన చర్య తీసుకొని కోతుల బెడద నుండి గ్రామాలను గ్రామాలలో ఉన్న ప్రజలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు

## ఆడపిల్లలను రక్షించండి చదివించండి అరుణ




ఓదెల/ పెద్దపల్లి మే15(అక్షరం న్యూస్)
ఓదెల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థినిలకు పలు అంశాలపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా మహిళా సాధికారిక కేంద్రం కోఆర్డినేటర్ దయా ఆరుణ హాజరయ్యారు ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ మహిళల హక్కుల గురించి ఉన్నత విద్య అభివృద్ధి కోసం 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా విద్యార్థిలకు సమ్మర్ క్యాంపు తరగతులలో పలు కార్యక్రమాలు చేసుకోవడం జరుగుతుందని ముఖ్యంగా ఆడపిల్లలు విద్యా ప్రాముఖ్యతపై దృష్టి సాధించాలని రక్షించండి చదివించండి నినాదంతో బాలికల హక్కుల సాధనకై ప్రభుత్వ రూపొందించిన మహిళా రక్షణ వాటిపై దృష్టి సాధించాలని ఆరోగ్య పరిరక్షణ హెచ్పివి హెచ్ పి వి వ్యాక్సిన్ పై, పలు టోల్ ఫ్రీ నంబర్ల పై అవగాహన ఉండాలని ముఖ్యంగా డ్రగ్స్ నివారణపై ప్రత్యేక దృష్టి సారించుకోవాలని ఆమె అన్నారు బాలికలు ముఖ్యంగా చదువుపై ప్రత్యేక శ్రద్ధతో ముందుకు సాగితే అన్ని విధాల ప్రాముఖ్యతలు తెలుసుకుంటామని సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కేజీబీవీ ప్రత్యేక అధికారిని జ్యోతితో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## రానున్నది బిసీ రాజ్యమే



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మే 15:
వచ్చే రెండేళ్లలో బీసీ రాజ్యమే రానుందని.. వచ్చే జరిగే ఎన్నికల్లో ప్రజలు బీసీలకు పట్టం కడతారని బిసి రాజ్యాధికార వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఐతగో ని రాఘవేంద్ర గౌడ్( రాఘవన్న) ధీమా వ్యక్తం చేశారుశుక్రవారం మండలంలో ని కోమల్ల, గోవర్ధనగిరి గ్రామాల్లో చేపట్టిన బీసీ రాజ్యాధికార పాదయాత్రకు బడుగు బలహీన వర్గాల ప్రజలు బ్రహ్మరథం పట్టారు ... మహిళలు తిలకం దిద్ది ఆశీర్వదించారు.పల్లె పల్లెలో విశేష స్పందన లభించింది, ఈ సందర్భంగా రాఘవేంద్ర గౌడ్ మాట్లాడుతూ మనకు స్వాతంత్రం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కానున్న నేటికి మన బతుకులు మారడం లేదని మన బతుకులు మారాలంటే మన ఓట్లు మనమే వేసుకోవాలని ఆయన కోరారు.. పిడి త పిడిత ప్రజల విముక్తి కోసం ప్రాణ త్యాగాలు చేసిన బహుజన బిడ్డల స్ఫూర్తి మరువలేని ఆయన అన్నారు... తెలుగు రాష్ట్రాల్లో బీసీ అన్ని రంగాల్లో వెనుకబడి పోతున్నారని ఇప్పటికైనా మనం మేలుకుంటే మన రాజ్యం మనకే వస్తదని ఆయన అన్నారు తెలంగాణలో రాజ్యాధికారం సాధించడం లక్ష్యంగా పాదయాత్ర చేపట్టడం జరిగిందని... బడుగు బలహీన మైనార్టీ ప్రజలందరూ బీసీల తోడుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు... ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా బిసి రాజ్యాధికార సమితి జిల్లా ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి... పాదయాత్ర బృందం త ల్వరి తాత..కొండ లలిత, డా. విద్యా రాణి, ఐతగొని శివ ..సుర్వి మహేందర్ కోమల్ల గ్రామ సర్పంచ్ మల్లాల అశోక్... గోవర్ధనగిరి సర్పంచ్ తోటకూరి సదానందం ముదిరాజ్... ఉప సర్పంచ్లు మాజీ సర్పంచులు యువకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కట్ట మైసమ్మ తల్లి ఆలయానికి, 50 గ్రాముల వెండి బహుకరణ




పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి టౌన్ / మే 15 / అక్షరం న్యూస్ –:
పెద్దపల్లి పట్టణంలోని, మినీ ట్యాంక్ బండ్ శ్రీ కట్ట మైసమ్మ ఆలయానికి, 50 గ్రాముల వెండిని చందపల్లె మాజీ ఎంపిటిసి, గంగుల భారతి వెంకటేశం దంపతులు బహుకరించినారు శ్రీ కట్ట మైసమ్మ ఆలయంలో ప్రత్యేకమైన పూజలు నిర్వహించి, ఆలయ అర్చకులు వారికి తీర్థ ప్రసాదంలో పూలమాల కండవతో సత్కరించి వేద మంత్రాల ద్వారా ఆశీర్వదించినారు అనంతరం ఆలయ నిర్వాహకులు బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ కట్ట మైసమ్మ తల్లి శుభాశీస్సులు అందరిపై ఉండాలని పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో గడపాలని అమ్మవారిని కోరినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గండు రంగయ్య భూతగడ్డ సంపత్ మున్సిపల్ కౌన్సిలర్ దొడ్డుపల్లి జగదీష్ రజక సంఘం అధ్యక్షులు బొడ్డుపల్లి రామ్మూర్తి గుడికందుల మల్లయ్య పవనూరి లక్ష్మణ్ గుడికందుల శ్రీనివాస్ ముక్కెర రాజేశం రాచమల్ల అంజయ్య మధునయ్య బొడ్డుపల్లి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ మమతా రెడ్డి జన్మదిన వేడుకలు



పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్ / మే 15 / అక్షరం న్యూస్ –:
పెద్దపల్లి పట్టణ మాజీ మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన పార్టీ శ్రేణులు అభిమానులు పెద్ద ఎత్తున హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మమతా రెడ్డి కేక్ కట్ చేసి పార్టీ నాయకులు కార్యకర్తల ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆమె సూచించారు. వేడుకల సందర్భంగా నాయకులు పూలమాలలు, శాలువాలతో మమతా రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## రైస్ మిల్ ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**ధాన్యం దిగుమతి త్వరితగతిన అన్ లోడ్ చేయాలి.**



పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి టౌన్ / మే 15 / అక్షరం న్యూస్ –:
పెద్దపల్లి పట్టణంలోని అన్నపూర్ణ రైస్ మిల్ ను శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆకస్మిక తనిఖీ చేశారు. మిల్లులో ధాన్యం నిల్వలు, గతంలో ఇచ్చిన ధాన్యానికి సిఎంఆర్, ప్రస్తుత నిల్వలపై కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాతో కలిసి ఆరా తీశారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చే ధాన్యాన్ని త్వరితగతిన అన్ లోడ్ చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లర్లు త్వరగా అన్ లోడ్ చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట పలువురు అధికారులు ఉన్నారు.

## పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతిభీమ్ భరత్ ఫైర్




రంగారెడ్డి జిల్లా :శంకర్పల్లి :మే 15: అక్షరం న్యూస్ – : ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన వెంటనే లీటర్ పెట్రోల్, డీజిల్ ధరలపై కేంద్రం రూ.3 వరకు అదనపు భారం మోపడంపై రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతిబీమ్ భరత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల్లో ఓట్లు దండుకోవడానికి ధరలను పెంచకుండా దాచిపెట్టి, తీరా ఎన్నికలు అయిపోగానే సామాన్యుడిపై భారం మోపారని విమర్శించారు. ఇప్పటికే నిత్యావసర సరుకులు, కరెంటు ఛార్జీలు, గ్యాస్ ధరలు పెరిగి ప్రజలు అల్లాడుతుంటే.. ఇంధన ధరల పెంపు నడ్డి విరిచేలా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ చర్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. ధరల పెరుగుదల వెనుక బీజేపీ ద్వంద్వ నీతి దాగి ఉందని ఆరోపించారు. ఈ పెంపు వల్ల రవాణా ఛార్జీలు పెరిగి, అన్ని రకాల వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతాయని ఆర్థికంగా తీవ్ర సంక్షోభం తప్పదని శ్రీజ్యోతి బీమ్ భరత్ దుయ్యబట్టారు.

## వంగరలో నూతన వాటర్ ప్లాంట్ గది నిర్మాణానికి భూమి పూజ

**ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యం సర్పంచ్ గజ్జల సృజన రమేష్**



హన్మకొండ జిల్లా/భీమదేవరపల్లి/మే 15/అక్షరం న్యూస్ –:
హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోనివంగర గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించే లక్ష్యంతో నూతన వాటర్ ప్లాంట్ గది నిర్మాణ పనులకు శుక్రవారం గ్రామ సర్పంచ్ గజ్జల సృజన రమేష్, భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఆధునిక సదుపాయాలతో వాటర్ ప్లాంట్ గది నిర్మాణాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.ప్రతి కుటుంబానికి నాణ్యమైన తాగునీరు అందించడం గ్రామపంచాయతీ ప్రధాన బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు.గ్రామ అభివృద్ధికి అవసరమైన మరిన్ని మౌలిక వసతుల కల్పనకు కృషి కొనసాగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉల్లాల రమేష్,వార్డు సభ్యులు రఘునాయకుల మహేష్,శ్రీరామోజు మొండయ్య,గజ్జల రమేష్,కొండా తిరుపతి,గజ్జల సంజీవ్,గిద్దె శ్రీనివాస్, మంచాల తిరుపతి, సోమిరెడ్డి,లింగారెడ్డి, పరశురాం,రొడ్డ అజయ్,వల్లాల ఇందిర,మంజుల, వనజ, మేదరి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారం--గట్లనర్సింగాపూర్ రోడ్డుకు రూ.3.74 కోట్లు మంజూరు

- లంబాడితండా మీదుగా బీటీ రహదారి నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్..




హన్మకొండ జిల్లా / భీమదేవరపల్లి / మే 15 / అక్షరం న్యూస్ –:
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముత్తారం గ్రామం నుంచి గట్లనర్సింగాపూర్ ఎక్స్‌రోడ్ వరకు లంబాడితండా మీదుగా బీటీ రహదారి నిర్మాణానికి ప్రభుత్వం రూ.3.74 కోట్ల నిధులు మంజూరు చేసింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ జారీ చేసిన జి. ఓ. ఆర్ టి . నెంబర్ 531, తేదీ 21-09-2024 ప్రకారం పనులకు పరిపాలన అనుమతులు లభించాయి.
మొత్తం 3.77 కిలోమీటర్ల పొడవుతో రహదారి నిర్మాణ పనులు చేపట్టనుండగా, కరీంనగర్‌కు చెందిన ధరణి కన్స్ట్రక్షన్స్ సంస్థకు పనుల బాధ్యతలు అప్పగించినట్లు అధికారులు తెలిపారు. పనుల గడువును 2025 సెప్టెంబర్ 24 నుంచి 2026 సెప్టెంబర్ 23 వరకు నిర్ణయించారు.రహదారి నిర్మాణానికి సంబంధించిన ప్రాథమిక ఏర్పాట్లను పంచాయతీరాజ్ ఎస్ఈ శ్రీనివాసరావు, డిపిఆర్ఈ సైదులు రెడ్డి, ఆర్ అండ్ బి డీఈ శిరీష, పంచాయతీరాజ్ ఏఈ వినయ్ రెడ్డి పరిశీలించారు. పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.
ఈ రహదారి నిర్మాణం పూర్తయితే ముత్తారం, లంబాడితండా, గట్లనర్సింగాపూర్ ప్రాంతాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు,రైతులు, అత్యవసర సేవల రాకపోకలకు ఈ రహదారి ఎంతో ఉపయోగపడుతుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## బి.ఆర్.ఎస్ కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



యాదాద్రి భువనగిరి జిల్లా/యాదగిరిగుట్ట/మే 15 : అక్షరం న్యూస్ - : శుక్రవారం రోజు యాదగిరిగుట్ట: పట్టణంలో బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకుడు గడ్డం చంద్రయ్య గౌడ్ అమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని, యాదగిరి పల్లి లో పలుగుల రాజేష్ అమ్మ ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని మరియు తాళ్ల గూడెం మాజీ సర్పంచ్ శ్రీనివాస్ సోదరుడు ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు, ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కర్రే వెంకటయ్య, శ్రీహరి, సుగుణాకర్, మిట్ట వెంకటయ్య ,కొల వెంకటేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్ట్ బోర్డు చైర్మెన్ గా ప్రమాణ స్వీకారం చేసిన గుంటి మహేష్ యాదవ్ మరియు పాలక మండలి సభ్యులకు సన్మానం




యాదాద్రి భువనగిరి జిల్లా/యాదగిరిగుట్ట/మే 15 : అక్షరం న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని వెంకటాపురం శ్రీ వెంకటగిరి స్వయంభూ లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు నూతన చైర్మెన్ మరియు పాలక మండలి ప్రమాణస్వీకారం శుక్రవారం రోజున అట్టహాసంగా జరిగిందనీ తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ తెలిపారు. ట్రస్ట్ బోర్డు చైర్మెన్ గా ప్రమాణ స్వీకారం చేసిన గుంటి మహేష్ యాదవ్ మరియు పాలక మండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగిందనీ ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దత్తాయపల్లి గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్, తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, ఓబీసీ సెల్ జిల్లా కో ఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, దత్తాయపల్లి, వెంకటాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు దేవరుప్పల మల్లేష్, రాగుల శ్రీనివాస్,ఉప సర్పంచ్ జిట్టా కిషన్ యాదవ్, వార్డు నెంబర్ ధ్యాన బోయిన నవీన్, నాయకులు, గుంటి మల్లేష్ యాదవ్, ధ్యానబోయిన కరుణాకర్ ,కొండారి పరమేశ్, భగవంతు, ధ్యాన బోయిన పోచయ్య, గొప్ప కొండల్ రెడ్డి, గొప్ప హనుమంత్ రెడ్డి, ధ్యాన బోయిన వెంకటేష్, కొడారీ నాగరాజు తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి తో సమావేశంలో సుదీర్ఘంగా చర్చించిన చామల కిరణ్ కుమార్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా / యాదగిరిగుట్ట / మే 15 : అక్షరం న్యూస్ –: శుక్రవారం రోజు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో, మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ తో కలిసి హైదరాబాద్‌లోని బి.ఆర్.కే భవన్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి తో సమావేశమైన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి .రాష్ట్రంలో త్వరలో ప్రారంభం కాబోయే ఎస్.ఐ.ఆర్ ప్రక్రియపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు . క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఈ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని అధికారులను కోరారు . ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రతి అడుగు పక్కాగా ఉండాలని, ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో రాజీ పడకూడదని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ , ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మరియు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.


## చియా సీడ్స్, గుమ్మడి విత్తనాలు వంటి సీడ్స్‌ను రోజులో ఏ సమయంలో ఎలా తీసుకుంటే మేలు చేస్తాయి

నేటి తరుణంలో ఆరోగ్యం మీద అవగాహన రావడంతో చాలా మంది విత్తనాలను ఆహారంగా తీసుకుంటున్నారు. విత్తనాలు చాలా మందికి ఇప్పుడు ఆరోగ్యకరమైన ఆహారంలో ముఖ్యమైన భాగంగా మారిపోయాయని చెప్పవచ్చు. చియా సీడ్స్ నుంచి గుమ్మడి గింజలు, సన్‌ఫ్లవర్ సీడ్స్ వరకు చాలామంది రోజూ తీసుకుంటున్నారు. వీటిలో ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటంతో శరీరానికి ఎన్నో ప్రయోజనాలు అందుతాయి. అయితే వీటిని సరైన సమయంలో, సరైన విధంగా తీసుకోకపోతే పూర్తి పోషకాలు శరీరానికి అందకపోవచ్చని నిపుణులు చెబుతున్నారు. చిన్న చిన్న మార్పులతోనే వీటి ప్రయోజనాలను మరింతగా పొందవచ్చని సూచిస్తున్నారు. ఏయే విత్తనాలను ఎలా, ఎప్పుడు తీసుకోవాలో వారు వివరిస్తున్నారు.

### చియా సీడ్స్.

చియా సీడ్స్ ప్రస్తుతం ఎక్కువగా ఉపయోగిస్తున్న విత్తనాలలో ఒకటి. ఇవి ఉదయం ఖాళీ కడుపుతో తీసుకుంటే మంచి ఫలితం ఉంటుందని చెబుతున్నారు.

# హీమోఫీలియా అంటే ఏమిటి.. ఎవరికి వస్తుంది ఎలాంటి చికిత్సలు చేస్తారు



హీమోఫీలియా అనేది అరుదుగా కనిపించే వారసత్వ రక్తస్రావ వ్యాధి. ఈ వ్యాధిలో రక్తం గడ్డకట్టే సామర్థ్యం తగ్గిపోవడంతో చిన్న గాయాలకే ఎక్కువసేపు రక్తస్రావం జరుగుతుంది. కొన్ని సందర్భాల్లో ఎలాంటి గాయం లేకుండానే అంతర్గత రక్తస్రావం కూడా సంభవిస్తుంది. సరైన సమయంలో చికిత్స అందకపోతే ఇది జీవితాంతం శారీరక ఇబ్బందులకు దారితీయొచ్చని నిపుణులు చెబుతున్నారు. అయితే ప్రస్తుతం వైద్య రంగంలో వచ్చిన పురోగతితో హీమోఫీలియాను నియంత్రించగలుగుతున్నారని పేర్కొంటున్నారు. హీమోఫీలియాలో ప్రధానంగా రక్తం గడ్డకట్టేందుకు అవసరమైన క్లాటింగ్ ఫ్యాక్టర్లు తక్కువగా ఉంటాయి. హీమోఫీలియా ~ాలో ఫ్యాక్టర్ ఎ××× లోపం ఉండగా, హీమోఫీలియా దీలో ఫ్యాక్టర్ ×ఞ లోపం కనిపిస్తుంది. ఈ కారణంగా చిన్న గాయాలకే అధిక రక్తస్రావం జరుగుతుంది. అలాగే కీళ్లు, కండరాల్లో అంతర్గత రక్తస్రావం జరిగితే దీర్ఘకాలికంగా కీళ్ల నష్టం, నొప్పులు, కదలికల సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని చెబుతున్నారు.

### చిన్న వయస్సులోనే కనిపించే లక్షణాలు..

ఈ వ్యాధి తీవ్రత క్లాటింగ్ ఫ్యాక్టర్ లోపం స్థాయిపై ఆధారపడి ఉంటుంది. కొందరిలో శస్త్రచికిత్స లేదా గాయం తర్వాత మాత్రమే సమస్య బయటపడితే, మరికొందరిలో చిన్న వయస్సులోనే లక్షణాలు కనిపిస్తాయి. తరచూ ముక్కు నుంచి రక్తస్రావం, తేలికగా గాయాల మచ్చలు రావడం, చిన్న గాయాలకే ఎక్కువసేపు రక్తస్రావం, మోకాళ్లు, మోచేతులు, కాళ్ల కీళ్లలో వాపు, నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొన్నిసార్లు మూత్రం లేదా మలంలో రక్తం కూడా కనిపించే అవకాశం ఉంటుంది. శిశువుల్లో సర్కంసిజన్ తర్వాత అధిక రక్తస్రావం జరగడం, తొంగి నడవడం ప్రారంభించినప్పుడు శరీరంపై తెలియని గాయాల మచ్చలు కనిపించడం కూడా ప్రారంభ సంకేతాలుగా భావిస్తారు. హీమోఫీలియాకు పూర్తిస్థాయి శాశ్వత చికిత్స లేకపోయినా, ప్రస్తుతం అందుబాటులో ఉన్న చికిత్సలతో సమస్యను నియంత్రించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ప్రధానంగా లోపించిన క్లాటింగ్ ఫ్యాక్టర్‌ను శిరామార్గం ద్వారా శరీరంలోకి అందించే రీప్లేస్‌మెంట్ థెరపీ ఉపయోగిస్తారు. దీన్ని రక్తస్రావం జరిగినప్పుడు లేదా ముందస్తుగా రక్తస్రావాన్ని నివారించేందుకు ఇస్తారు.


### పలు రకాల చికిత్సా విధానాలు..

కొత్తగా వచ్చిన ఎక్స్‌టెండెడ్ హాఫ్ లైఫ్ థెరపీలు ఎక్కువసేపు శరీరంలో పనిచేయడం వల్ల తరచూ ఇంజెక్షన్లు అవసరం లేకుండా చేస్తాయని చెబుతున్నారు. అలాగే నాన్-ఫ్యాక్టర్ థెరపీలు శరీరంలో రక్తం గడ్డకట్టే ప్రక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతున్నాయి. జీన్ థెరపీ కూడా హీమోఫీలియా చికిత్సలో ఆశాజనకంగా మారుతోంది. ఈ విధానంలో శరీరంలో పనిచేసే క్లాటింగ్ ఫ్యాక్టర్ జీన్లను ప్రవేశపెట్టి దీర్ఘకాలిక ఫలితాలు పొందే ప్రయత్నాలు జరుగుతున్నాయి. భవిష్యత్తులో ఇది చికిత్స విధానాన్ని మరింత మార్చే అవకాశం ఉందని వైద్య నిపుణులు భావిస్తున్నారు. హీమోఫీలియాతో జీవించడం కేవలం మందులతో మాత్రమే పరిమితం కాదు. రోజువారీ జీవనశైలిలో కూడా అనేక జాగ్రత్తలు అవసరం అవుతాయి. క్రీడలు, ప్రయాణాలు, సాధారణ పనుల సమయంలో కూడా గాయాలు కాకుండా జాగ్రత్తపడాల్సి ఉంటుంది. ఎక్కువ దెబ్బలు తగిలే క్రీడలను దూరంగా ఉంచాలని సూచిస్తున్నారు. అయితే ఈత, సైక్లింగ్ వంటి తక్కువ ప్రమాదం ఉన్న వ్యాయామాలు కండరాలను బలపరచడంలో, కీళ్ల ఆరోగ్యాన్ని కాపాడడంలో సహాయపడతాయి.

### ముందస్తు జాగ్రత్తలు అవసరం..

తరచూ అంతర్గత రక్తస్రావం జరగడం వల్ల దీర్ఘకాలిక కీళ్ల నొప్పులు, కదలికల సమస్యలు ఏర్పడే ప్రమాదం ఉంది. అలాగే ఆకస్మిక రక్తస్రావం భయం, చికిత్సపై ఆధారపడాల్సి రావడం, ఆర్థిక భారం వంటి కారణాలు రోగులు, వారి కుటుంబాలపై మానసిక ఒత్తిడిని కూడా పెంచుతాయని నిపుణులు చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులో లేకపోవడం కూడా చికిత్సలో పెద్ద సవాలుగా మారుతోంది. అందుకే హీమోఫీలియాపై అవగాహన పెరగడం, త్వరగా నిర్ధారణ కావడం, నిరంతర వైద్య పర్యవేక్షణ చాలా ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు. సరైన చికిత్స, ముందస్తు జాగ్రత్తలు, కుటుంబ సహకారం ఉంటే హీమోఫీలియాతో బాధపడుతున్నవారు కూడా సాధారణ జీవితాన్ని గడపగలరని వైద్య నిపుణులు చెబుతున్నారు.

# శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిలను గణనీయంగా తగ్గించే అవకాడో రోజూ తీసుకుంటే ఎంతో మంచిది



మనం ఆహారంగా తీసుకోదగిన పండ్లల్లో అవకాడో ఒకటి. ప్రస్తుతం అవకాడో ఫిట్‌నెస్ ప్రియులు ఎక్కువగా తీసుకుంటున్న ఆహారాల్లో ఒకటిగా మారింది. సలాడ్లు, స్మూతీలు, టోస్ట్‌లు, గ్వాకమోలే వంటి వంటకాలలో దీనిని విరివిగా ఉపయోగిస్తున్నారు. తక్కువ చక్కెరలు, మంచి కొవ్వులు అధికంగా ఉండటంతో అవకాడోకు ప్రత్యేక స్థానం ఏర్పడింది. మృదువైన వెన్నలాంటి గుజ్జుతో ఉండే ఈ పండు ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా రెండు వారాల పాటు ప్రతిరోజూ అవకాడో తింటే శరీరంలో కొన్ని మార్పులు కనిపిస్తాయని పేర్కొంటున్నారు.

### కొలెస్ట్రాల్ తగ్గేందుకు..

అవకాడోలో మోనో అన్‌శాచురేటెడ్ ఫ్యాట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌గా భావించే ఎల్‌డీఎల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. దీంతో గుండె ఆరోగ్యం మెరుగుపడే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ పండులో ఫైబర్‌తోపాటు కొన్ని మొక్కల సమ్మేళనాలు కూడా ఉంటాయి. ఇవి పేగుల్లో మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు సహాయపడతాయి. ఫలితంగా జీర్ణక్రియ మెరుగుపడి జీర్ణాశయ ఆరోగ్యానికి మేలు జరుగుతుందని పేర్కొంటున్నారు. అవకాడోలో పొటాషియం కూడా అధికంగా ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. అలాగే గుండె సంబంధిత ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా ఉపయోగపడుతుందని చెబుతున్నారు. అంతేకాకుండా ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వుల కలయిక వల్ల అవకాడో ఎక్కువసేపు కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. దీంతో అతిగా తినే అలవాటు తగ్గే అవకాశం ఉంటుంది. రోజుకు అర అవకాడో నుంచి ఒక అవకాడో వరకు తీసుకోవడం చాలామందికి సరిపోతుందని సూచిస్తున్నారు.

### యాంటీ ఆక్సిడెంట్లు అధికం..

వెన్న, మయోనైస్ లేదా ఎక్కువ క్రీమ్ ఉండే డ్రెస్సింగ్‌లకు బదులుగా అవకాడోను ఉపయోగిస్తే ఆహారంలోని కొవ్వుల నాణ్యత మెరుగుపడుతుందని కూడా నిపుణులు చెబుతున్నారు. అవకాడోలో గ్లుటాథయోన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఉండటం వల్ల కాలేయం హానికర పదార్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుందని పేర్కొంటున్నారు. అలాగే ఇందులో విటమిన్ సి, బి9, ఇ లాంటి యాంటీ ఆక్సిడెంట్ విటమిన్లు ఉండటంతో శరీర కణాలను రక్షించడంలో ఉపయోగపడతాయి. కాలేయ ఆరోగ్యానికి మద్దతు ఇచ్చే ఖనిజాలు కూడా ఇందులో లభిస్తాయని చెబుతున్నారు. ఒలెక్ యాసిడ్ అనే ఆరోగ్యకరమైన కొవ్వు కూడా అవకాడోలో ఉండటం వల్ల శరీరానికి మంచి శక్తిని అందించడంలో ఇది సహాయపడుతుంది. సరైన మోతాదులో తీసుకుంటే అవకాడో సమతుల ఆహారంలో ఆరోగ్యకరమైన ఎంపికగా ఉపయోగపడుతుందని నిపుణులు సూచిస్తున్నారు.


## పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే ఈ యోగాసనాలను రోజూ వేయాలి

పిల్లల ఆరోగ్యానికి యోగా ఎంతో ఉపయోగకరమని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం పిల్లలు చదువులు, స్క్రీన్ టైమ్, ఆటలు వంటి అనేక పనులతో బిజీగా గడుపుతున్నారు. ఈ పరిస్థితుల్లో కొన్ని సులభమైన యోగా ఆసనాలు వారి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. యోగా వల్ల కండరాలు బలపడటంతో పాటు శరీర సమతుల్యత, శ్వాస నియంత్రణ కూడా మెరుగుపడుతుంది. అలాగే ప్రతిరోజూ యోగా చేయడం వల్ల రోగనిరోధక శక్తి పెరగడం, మంచి నిద్ర రావడం, ఆత్మవిశ్వాసం పెరగడం వంటి ప్రయోజనాలు కూడా ఉంటాయని చెబుతున్నారు. పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే కొన్ని సులభమైన యోగాసనాల గురించి నిపుణులు వివరిస్తున్నారు.

### తాడాసనం, బాలాసనం

తాడాసనం పిల్లలకు మంచి ప్రారంభ ఆసనం అని చెప్పవచ్చు.. ఈ ఆసనంలో పాదాలను కలిపి నిటారుగా నిలబడాలి. చేతులను పైకి ఎత్తి శరీరాన్ని పైవైపు చాపాలి. కొద్దిసేపు లోతుగా శ్వాస తీసుకుంటూ ఈ స్థితిలో ఉండాలి. ఇది శరీర భంగిమను మెరుగుపరచడంతో పాటు పిల్లల్లో స్థిరత్వాన్ని పెంచుతుంది.

వృక్షాసనం చెట్టులా నిలబడే ఆసనం. ఒక కాలిపై నిలబడి మరో కాలును తొడ భాగానికి ఆనించాలి. చేతులను నమస్కార ముద్రలో ఉంచి కొద్దిసేపు నిలబడాలి.



తరువాత మరో కాలితో కూడా చేయాలి. ఈ ఆసనం పిల్లల్లో ఏకాగ్రత, సమతుల్యతను పెంచడంలో సహాయపడుతుంది. కాళ్ల కండరాలు కూడా బలపడతాయి. అలాగే బాలాసనం పిల్లలకు మానసిక ప్రశాంతతను అందించే ఆసనం. మోకాళ్లపై కూర్చుని ముందుకు వంగి నుదిటిని నేలపై ఉంచాలి. చేతులను ముందుకు చాపి కొద్దిసేపు నెమ్మదిగా శ్వాస తీసుకోవాలి. ఈ ఆసనం వెన్ను, భుజాలు, నడుము భాగాల్లో ఒత్తిడిని తగ్గించడంలో ఉపయోగపడుతుంది.

### అధోముఖ శ్వాసాసనం..

అధోముఖ శ్వాసాసనం శరీరాన్ని ఇంగ్లీష్ అక్షరం ఎ ఆకారంలో ఉంచే ఆసనం. చేతులు, కాళ్లు నేలపై ఉంచి నడుమును పైకి ఎత్తాలి. కొద్దిసేపు ఈ స్థితిలో ఉండాలి. ఇది చేతులు, భుజాలు, వెన్ను భాగాన్ని బలపరుస్తుంది. పిల్లల్లో శరీర సమన్వయాన్ని కూడా మెరుగుపరుస్తుంది. భుజంగాసనంను కోబ్రా పోజ్‌గా కూడా పిలుస్తారు. పొట్టపై పడుకుని చేతుల సహాయంతో ఛాతిని పైకి ఎత్తాలి. ఈ ఆసనం వెన్నెముకను బలపరచడంలో సహాయపడుతుంది. అలాగే శ్వాస సామర్థ్యాన్ని పెంచి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. బద్ధకోణాసనం లేదా బటర్‌ఫ్లై పోజ్‌లో కాళ్ల పాదాలను కలిపి మోకాళ్లను బయటకు వంచాలి. చేతులతో పాదాలను పట్టుకుని మోకాళ్లను సున్నితంగా కదిలించాలి. ఇది నడుము భాగానికి మంచి స్ట్రెచ్ ఇస్తుంది. జీర్ణక్రియకు కూడా మేలు చేస్తుంది.

# వచ్చే ఏడాది నీట్ ఆన్‌లైన్ పరీక్ష

- లీకేజీని అరికట్టేందుకు చర్యలు
- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్




న్యూఢిల్లీ,మే15 నీట్ పేపర్ లీక్ వ్యవహారం సంచలనం సృష్టించింది. దాంతో మే 3న నిర్వహించిన పరీక్షను రద్దు చేసి, మళ్లీ జూన్ 21న ఈ పరీక్షను నిర్వహించనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శుక్రవారం వెల్లడించింది. ఈ నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మీడియాతో మాట్లాడారు. వచ్చే ఏడాది నుంచి నీట్ పరీక్ష ఆన్‌లైన్‌లో నిర్వహిస్తామని వెల్లడించారు. జూన్ 21న నీట్ రీఎగ్జామ్ తేదీ ఖరారైంది. నీట్ ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలపై విచారణకు ఆదేశించాం. ఇప్పటికే ఈ కేసును సీబీఐ విచారిస్తోంది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం. విద్యార్థులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటున్నాం. వారు నష్టపోకూడదనే పరీక్ష రద్దు చేసి మళ్లీ నిర్వహిస్తున్నాం అని వివరించారు. విద్యార్థుల భవిష్యత్తు బాగుండేలా చూడటమే మా మొదటి లక్ష్యం. పరీక్ష పారదర్శకంగా నిర్వహించడమే మా ప్రధాన కర్తవ్యం. ఏటా కోటి మందికి ఎన్టీఏ పరీక్షలు నిర్వహిస్తోంది. పేపర్ ఎలా లీక్ అయింది.. ఎవరి నుంచి ఎక్కడికి వెళ్లిందన్న పూర్తి వివరాలు పూర్తి బహిర్గతమవుతాయి. ఈసారి ఎలాంటి పరిస్థితుల్లోనూ మాల్ ప్రాక్టీస్ జరగకుండా చూసుకుంటాం. రీటెస్ట్ కోసం విద్యార్థులు నచ్చిన నగరాన్ని ఎంచుకోవడానికి వారం రోజులు గడువు ఇస్తున్నాం. జూన్ 14న అడ్మిట్ కార్డులు విడుదల చేస్తాం. నీట్ కోసం మళ్లీ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోన్న వార్తలు చూసి విద్యార్థులు ఆందోళన చెందొద్దని ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు.

## గతేడాది కూడా నీట్ ప్రశ్నాపత్రం లీక్

- లీక్ పేపర్లతో ప్రభుత్వ వైద్య కళాశాల్లో సీట్లు
- టెన్త్. ఇంటర్‌లో అత్తెసరు మార్కులు వచ్చినా నీట్‌లో హవా
- గతేడాది లీక్ ఆనవాళ్లపై దృష్టి సారించిన సిబిఐ




న్యూఢిల్లీ,మే15 నీట్ 2026 పరీక్ష పత్రం లీకేజీపై దృష్టిపెట్టిన అధికారులకు గతేడాది లీక్ ఆనవాళ్లు బయట పడుతున్నాయి. కీలక నిందితుడైన వికాస్ బివాల్ గతేడాది యశ్ యాదవ్ నుంచి నీట్ ప్రశ్నపత్రం కొనుగోలు చేసినట్లు సీబీఐ అనుమానిస్తుంది. దీంతో ఈ యేడాది కూడా యశ్ నుంచే వికాస్ ఈ పేపర్‌ను కొన్నాడు. ఈ వ్యవహారంలో యశ్ తండ్రి మంగిలాల్ బివాల్, అంకుల్ దినేశ్ బివాల్ హస్తం కూడా ఉన్నట్లు తెలుస్తోంది. వికాస్ అతడి సోదరిలు ప్రగతి, కజిన్స్ సానియా, గుంజన్, పలాక్‌లు కూడా గతేడాది వైద్యవిద్య సీట్లు పొందారు. వీరంతా కూడా లీకైన పేపర్ సాయంతోనే సీట్లు సాధించినట్లు తెలుస్తోంది. వికాస్‌కు పదో తరగతిలో 63శాతం, 12వ తరగతిలో 55శాతం మార్కులు వచ్చాయి. ఇక 2024లో నీట్ పరీక్ష రాస్తే కేవలం 720కి గాను 240తో సరిపెట్టుకొన్నాడు. సికార్‌లోని ఓ కోచింగ్ సెంటర్‌లో 46 పరీక్షలు రాస్తే సగటున 384 మార్కులు వచ్చాయి. కానీ, 2025లో మాత్రం 85.11 పర్సెంటైల్‌తో గవర్నమెంట్ కాలేజీలో సీటు సాధించడం విశేషం. ఇక ఆయన సోదరి ప్రగతి 10వ తరగతిలో 69శాతం , 12వ తరగతిలో 91శాతం మార్కులు వచ్చాయి. 2024 నీట్‌లో 720కి 355 మార్కులే వచ్చాయి. కానీ, సికార్‌లోని కోచింగ్ సెంటర్‌లో 50 నమూనా పరీక్షలు రాస్తే మార్కులు ఏనాడు 320- 342 దాటలేదు. కానీ, 2025లో హఠాత్తుగా 92.53 పర్సంటైల్‌తో ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు వచ్చింది. ఇక మరో కజిన్ సోనియాకు 10వ తరగతిలో 63?, 12వ తరగతిలో 89? మార్కులు వచ్చాయి. 2024 నీట్‌లో 320 మార్కులతో సరిపెట్టుకొంది. సికార్‌లోని కోచింగ్ సెంటర్‌లో 49 మాక్‌టెస్ట్‌లు రాస్తే 341-361 మధ్యే మార్కులు వచ్చాయి. అదే నీట్ పరీక్ష రాస్తే మాత్రం అలవోకగా 94.07 పర్సంటైల్‌తో ప్రభుత్వ కాలేజీలో సీటు పొందింది. ఇక పలాక్‌కు 10వ తరగతిలో 93శాతం, 12వ తరగతిలో 89 శాతంమార్కులు వచ్చాయి. 2024 నీట్‌లో 512 మార్కులు మాత్రమే సాధించింది. సికార్‌లోని కోచింగ్ సెంటర్లలో నిర్వహించిన 50 నమూనా పరీక్షల్లో ఆమెకు ఏనాడు 515-550 మార్కులు దాటలేదు. కానీ, 2025 నీట్‌లో 98.61 పర్సంటైల్‌తో జైపుర్‌లోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించింది. ఇప్పుడు అదే కుటుంబం లోని రిషి కోసం పేపర్ కొనుగోలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అతడు 10వ తరగతిలో 43శాతం, 12వ తరగతిలో గ్రేస్ మార్కులు 50శాతం సాధించాడు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

మే 18 -23 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పర్యాటక వారోత్సవాలు

బ్రోషర్‌ను ఆవిష్కరించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

హైదరాబాద్,మే15: రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా మే 18 నుంచి 23 వరకు తెలంగాణ వ్యాప్తంగా పర్యాటక వారోత్సవాలను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ప్రత్యేక బ్రోషర్‌ను పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలోని తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక, భాషా సాంస్కృతిక, పురావస్తు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్, పర్యాటక శాఖ డైరెక్టర్ లక్ష్మణ్ రంజిత్ నాయక్ పాల్గొన్నారు. అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవాన్ని పురస్కరించుకుని మే 18న హైదరాబాద్‌లోని స్టేట్ మ్యూజియంలో మంత్రి జూపల్లి ఈ పర్యాటక వారోత్సవాలను మధ్యాహ్నం ఘనంగా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. తెలంగాణలో పర్యాటక రంగానికి ఉన్న అపారమైన అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేందుకు ఈ వారోత్సవాలు దోహదపడతాయని పేర్కొన్నారు.

# ట్రంప్ కుంపటితో ఆర్థిక రంగం కుదేలు !

న్యూఢిల్లీ,మే15 ఇరాన్‌పై దాడితో ప్రపంచ దేశాలను ప్రమాదంలో పడేసిన ట్రంప్ ఇంకా మేల్కొనలేదు. తనవల్ల ప్రపంచం అతలాకుతలం అయ్యిందే అన్న కించిత్ చింతన కూడా కానరావడం లేదు. పైపచ్చు..ఇరాన్‌ను భూమండలం మీద లేకుండా చేస్తామని కూడా ప్రకటించారు. ఇరాన్ సంగతి ఎలా ఉన్నా...భారత్ లాంటి దేశాలు చమరు ధరలతో విలవిల్లాడుతున్నాయి. ఆర్థిక సంక్షోభం తప్పేట్లుగా లేదు. చమురు రవాణా ఆగిపోవడంతో పాటు, ముడి చమురు ధరలు పెరగడంతో నానాయాతన పడాల్సి వస్తోంది. తాజాగా భారత్‌లో పెట్రీ, డీజిల్ దలరు పెరిగాయి. ఈ పెరుగుదల ఒక్క ఇంధనంపైనే ఉండదు. ఇకనుంచి అన్నిరంగాల పై దీని ప్రభావం పడుతుంది. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతాయి. విమానయాన రంగం ఇప్పటికే గగనకుసుమమైంది. ఇది మరింత ప్రమాదంలో పడనుంది. వెరసి సామాన్యుల బతుకులు భారం కానున్నాయి. పొదుపు మంత్రం ప్రకటించిన ప్రధాని మోడీ కాన్వాయ్‌లను తగ్గించారే తప్ప, అసలు పొందుపు విషయంలో మాట్లాడడం లేదు. దేశంలో ప్రజాప్రతినిధుల దుబారాను తగ్గించే ప్రయత్నాలపై ఎవ్వరు కూడా మాట్లాడడం లేదు. దీనికితో తోడు ఈ సంక్షోభం దృష్ట్యా ఐటి కంపెనీల్లో ఉద్యోగాల కోతలు మొదలయ్యాయి. రిక్రూట్‌మెంట్లు తగ్గాయి. ప్రధాని మోడీ ఇచ్చిన వర్క్‌ఫ్రమ్ హోమ్ విధానం అమలు సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. కరోనా సమయంలో విధిలేక ఆఫీసులు మూసుకున్న ఐటి కంపెనీలు ఇప్పుడు ఉద్యోగులను వర్క్‌ఫ్రమ్ హోమ్‌కు పరిమితం చేయదల్చుకోలేదు. దేశంలో పెరుగుతున్న ఇంధన వినియోగాన్ని తగ్గించి, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక కీలక ప్రతిపాదనను ముందుకు తీసుకువచ్చారు. ఉద్యోగులు వీలైనంత వరకు ఇంటి నుండే పని చేసే విధానాన్ని పాటించాలని ఆయన సూచించారు. ఈ నేపథ్యంలో, దేశీయ ఐటీ హబ్‌లలో ఒకటైన హైదరాబాద్‌పై ఈ నిర్ణయం ఎలాంటి ప్రభావం చూపుతుందనే అంశంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. హైదరాబాద్ నగరంలో ప్రస్తుతం సుమారు 9 లక్షల మంది ఐటీ ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరిలో మెజారిటీ ఉద్యోగులు తమ కార్యాలయాలకు చేరుకోవడానికి ప్రతిరోజూ సగటున 50 కిలోమీటర్ల మేర ప్రయాణిస్తున్నారు. ఈ సుదీర్ఘ ప్రయాణం వల్ల అటు ట్రాఫిక్ సమస్యలు పెరగడమే కాకుండా, భారీగా ఇంధనం ఖర్చువుతోంది. ప్రధాని సూచన మేరకు వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని అమలు చేస్తే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. హైదరాబాద్ ఐటీ రంగంలో ఈ విధానం వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాలపై ప్రాథమిక అంచనాలు వెలువడ్డాయి.



నగరంలోని మొత్తం ఐటీ ఉద్యోగులలో కనీసం సగం మంది, అంటే సుమారు 4.5 లక్షల మంది వారానికి కేవలం మూడు రోజులు ఇంటి నుండి పని చేసినా అద్భుతమైన ఫలితాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల నెలకు దాదాపు 140 కోట్ల రూపాయల విలువైన ఇంధనం ఆదా అయ్యే అవకాశం ఉందని అంచనా. ఇది దేశీయ ఆర్థిక వ్యవస్థకు పెద్ద ఊరటనిస్తుందని భావిస్తున్నారు. ఇలా ఒక్కో నగరాన్ని తీసుకుంటే గణనీయమైన మార్పులు ఉంటాయని అంటున్నారు. కోవిడ్ సమయంలో వర్క్ ఫ్రమ్ హోమ్ విధానం విజయవంతంగా అమలు జరిగినప్పటికీ, ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఐటీ కంపెనీలు ఈ విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నాయి. పెద్ద కంపెనీలు ప్రభుత్వ నిర్ణయం కోసం వేచి చూస్తుండగా, కొన్ని చిన్న స్థాయి సంస్థలు మాత్రం ఈ విధానం వల్ల తమ ఉత్పాదకత దెబ్బతింటుందని లేదా ఇతర నష్టాలు వస్తాయని ఆందోళన చెందుతున్నాయి. ప్రభుత్వం నుండి స్పష్టమైన మార్గదర్శకాలు వస్తే తప్ప ఈ విషయంలో క్లారిటీ వచ్చేలా లేదు. కేవలం వర్క్ ఫ్రమ్ హోమ్ మాత్రమే కాకుండా, పెట్రోల్ , డీజిల్ వాహనాల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడం కూడా అత్యవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ఇంటి నుండే పని చేయడం వల్ల ఇంధన దిగుమతులు తగ్గి, అంతర్జాతీయ మార్కెట్‌లో భారత రూపాయి విలువ పెరగడానికి తోడ్పడుతుందని వారు అభిప్రాయపడుతున్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు దేశ ఆర్థిక భవిష్యత్తుకు ఈ 'వర్క్ ఫ్రమ్ హోమ్' విధానం ఒక కీలక మలుపు కానుంది. ఇకపోతే ఆర్థిక సంక్షోభం కారణంగా అనేక ఐటి కంపెనీలు కుదింపు మోజులో పడ్డాయి. ఎడాపెడా ఉద్యోగులను తొలగిస్తున్నాయి. గత నెలలో ప్రపంచవ్యాప్తంగా 30,000 మంది ఉద్యోగులను తొలగించిన అంతర్జాతీయ టెక్నాలజీ కంపెనీ ఒరాకిల్.. తాజాగా మరో షాకిచ్చింది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) వంటి పలు ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీల్లో క్యాంపస్ ప్లేస్‌మెంట్ పక్రియ ద్వారా విద్యార్థులకు జారీ చేసిన జాబ్ ఆఫర్ లెటర్లను, ప్రీ-ప్లేసమెంట్ ఆఫర్ల (పీపీఓ)ను కంపెనీ రద్దు చేసింది. ఒరాకిల్ తాజా నిర్ణయంతో ప్రభావితమైన కాలేజీల్లో ఎన్ఐటీ వరంగల్, వీఎన్ఐటీ నాగ్‌పూర్, ఐఐటీ హైదరాబాద్, ఐఐటీ రూర్కీ, ఐఐటీ బీహెచ్‌యూ కూడా ఉన్నాయి. ఆఫర్ లెటర్ల రద్దు విషయాన్ని కంపెనీ ఈ వారంలోనే విద్యార్థులకు వెల్లడించింది. దాంతో వారు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ఎందుకంటే, చాలావరకు ఇంజనీరింగ్ కాలేజీలు ప్రాంగణ నియామకాల విషయంలో ఒక విద్యార్థి- ఒక ఉద్యోగం విధానాన్ని అనుసరిస్తున్నాయి. అంటే, క్యాంపస్ రిక్రూట్‌మెంట్ పక్రియలో ఒక కంపెనీ నుంచి జాబ్ ఆఫర్ అందుకున్న విద్యార్థికి ఇతర కంపెనీల ఆఫర్లను దక్కించుకునే అవకాశం ఉండదు. దాంతో ఒరాకిల్ ఆఫర్ కోల్పోయిన వారిప్పుడు కొత్త ఉద్యోగం కోసం అన్వేషించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అమెరికన్ టెక్నాలజీ దిగ్గజాల్లో ఒకటైన సిస్కో కూడా భారీగా ఉద్యోగాల కోతకు సిద్ధమైంది. వ్యాపార పునర్వ్యవస్థీకరణలో భాగంగా సిబ్బంది సంఖ్యను దాదాపు 4,000 మేర తగ్గించుకునే ఆలోచనలో ఉన్నట్లు సంస్థ ప్రకటించింది. ఈ విషయాన్ని ప్రభావిత సిబ్బందికి నేరుగా తెలియజేయడం జరుగుతుందని కంపెనీ పేర్కొంది. సిస్కో కూడా తన పెట్టుబడులను కృత్రిమ మేధ (ఏఐ)తో పాటు వేగంగా వృద్ధి చెందుతున్న ఇతర విభాగాల వైపు పెట్టుబడులను మళ్లించే ప్రయత్నాల్లో ఉంది. మైక్రోసాఫ్ట్‌పరమైన వృత్తి నిపుణుల సోషల్ నెట్‌వర్కింగ్ ఎ÷-లాట్‌ఫామ్ లింక్డ్‌ఇన్ సైతం ఉద్యోగులను తగ్గించుకునే ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలిసింది. వృద్ధి చెందుతున్న విభాగాలపై దృష్టిపెట్టేందుకు సిబ్బంది పునర్వ్యవస్థీకరించాలను కుంటున్న కంపెనీ.. అందులో భాగంగా 5 శాతం ఉద్యోగాలకు కోత పెట్టాలనుకుంటోందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. లింక్డ్‌ఇన్‌లో ప్రపంచవ్యాప్తంగా 17,500 ఉద్యోగులు పనిచేస్తున్నారు. మొత్తంగా ట్రంప్ పెట్టిన కుంపటి ఇప్పట్లో చల్లారేలా లేదు. ప్రపంచ ఆర్థిక స్థితిని ఎంతగా దిగజారుస్తుందో ఇప్పుడే చెప్పలేం. భారత్ ఆర్థిక వ్యవస్థపై మాత్రం తీవ్ర ప్రభావం పడడం ఖాయమని చెప్పవచ్చు.

# ఆదివారం నుంచి అధిక జేష్టమాసం

- పెళ్లిళ్లు తదితరాలకు నెలపాటు విరామం
- శుభముహూర్తాలకు బ్రేక వేళ తగ్గిన బంగారం ధరలు

విజయవాడ,మే15 అధిక జేష్టమాసంతో శుభముహూర్తాలు అయిపోయాయి. మరో నెలరోజుల తరవాతనే పెళ్లి తదితర ముహూర్తాలకు ఛాన్స్ ఉంది. గురువారం నుంచి అన్నిరకాల శుభ ముహూర్తాలు ముగిసాయని పండితులు చెబుతున్నారు. ఫిబ్రవరి నుంచి మే 13 వరకూ తెలుగు లోగిళ్ళను వివిధ రకాల శుభకార్యాలతో కళకళలాడాయి. ఇప్పుడు ముహూర్తాలు నెల రోజల పైబడి లేవని సెలవిచ్చారు. ఆదివారం నుంచి అధిక జ్యేష్ట మాసం రానుండడంతో జూన్ 20 వరకూ మంచి రోజులు లేవని పురోహితులు చెపుతున్నారు.జూన్‌లో చివరి 8 రోజులు మంచి ముహూర్తాలున్నాయని పండితులు వివరిస్తున్నారు. జూలైలో మరో నాలుగు రోజులు మాత్రమే ముహూర్తాలున్నాయిని ఆ తరువాత చతుర్మాసం తదితర కారణాలతో ఆగస్టులో 11 రోజులు, సెప్టెంబరులో 4, అక్టోబరులో మరో 4 రోజులు మాత్రం ముహూర్తాలున్నా చతుర్మాసం అడ్డొస్తోందని పురోహితులు అంటున్నారు. ఆ తరువాత నవంబరులో కార్తీక మాసం కారణంగా 11 రోజులు, డిసెంబరులో మరో 14 రోజుల్లో కూడా అనువైన ముహూర్తాలున్నాయంటున్నారు. దీంతో పెళ్లిళ్లపై ఆధారపడ్డ వారు ,ఇతర కార్యక్రమాలపై ఆధారపడ్డ వారికి ఖాళీగా ఉండాల్సిన ఆగత్యం ఏర్పడింది. కారణం ఏదైనా భారత్‌లో బంగారం ధరల ర్యాలీకి బ్రేక్ పడినట్టు కనిపిస్తోంది. అంతర్జాతీయ అనిశ్చితులు, కేంద్రం దిగుమతి సుంకాల పెంపు నేపథ్యంలో బంగారం, వెండి ధరల్లో భారీ కోత కనిపించింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, శుక్రవారం ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,60,090కు పడిపోయింది. నిన్నటి ముగింపుతో పోలిస్తే ధరలో ఏకంగా రూ.2,240ల మేర కోత పడింది. 22 క్యారెట్ల పసిడి ధర కూడా రూ.1,46,750కు చేరుకుంది. నిన్నటితో పోలిస్తే ధర రూ.2,050ల మేర తగ్గింది. నగరంలో వెండి ధరలో కూడా రూ.10 వేల కోత పడింది. ప్రస్తుతం కిలో వెండి రూ.3.05 లక్షల వద్ద ట్రేడవుతోంది

ఇతర ప్రధాన నగరాల విషయానికి వస్తే చెన్నైలో ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,63,390గా ఉంది. ఢిల్లీలో రూ.1,60,240గా, ముంబైలో రూ.1,60,090 వద్ద కొనసాగుతోంది. చెన్నైలో 22 క్యారెట్ల ఆర్నమెంటల్ పసిడి ధర రూ.1,49,500గా, ఢిల్లీలో రూ.1,46,900గా, ముంబైలో రూ.1,46,750గా ఉంది. చెన్నై సహా పలు నగరాల్లో వెండి దర రూ.3.05 లక్షల వద్ద ట్రేడవుతోంది. నిన్నటితో పోలిస్తే దేశంలో కిలో వెండి ధర రూ.10 వేల మేర తగ్గింది.

## ప్రధాని పొదుపు సూత్రంలో సుప్రీం

### వారానికి రెండ్రోజులు వర్చువల్ విచారణ

న్యూఢిల్లీ,మే15 పశ్చిమాసియాలో సంక్షోభం కారణంగా ఇంధనం వాడకాన్ని తగ్గించుకోవాలని దేశ ప్రజలకు ప్రధాని మోదీ సూచించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సుప్రీం కోర్టు కూడా పొదుపు చర్యలు చేపట్టింది. వారానికి రెండు రోజులు సోమ, శుక్రవారం పూర్తి స్థాయిలో వర్చువల్ విధానంలో విచారణ జరపాలని నిర్ణయించింది. అంతేకాదు, మంగళవారం నుంచి గురువారం వరకు హైబ్రిడ్ విధానంలో విచారణ చేపడతామని, కక్షిదారులు వీలును బట్టి ఎలాగైనా పాల్గొనవచ్చని పేర్కొంది. ఈ మేరకు సుప్రీం కోర్టు రిజిస్ట్రీ సర్క్యులర్ జారీ చేసింది. కొత్త ఏర్పాట్ల ప్రకారం.. ఇంధనం పొదుపులో భాగంగా న్యాయమూర్తులు కూడా కార్ పూలింగ్ ను ప్రోత్సహించాలని ఏకగ్రీవంగా తీర్మానించినట్లు సుప్రీం కోర్టు వెల్లడించింది. రోజువారీ కార్యకలాపాలకు ఎటువంటి ఆటంకం లేకుండా చూసుకోవడంతో పాటు ప్రతి రిజిస్ట్రీ లేదా సెక్షన్‌లోని 50 శాతం సిబ్బందికి వారానికి గరిష్ఠంగా రెండు రోజులు వర్క్-ఫ్రం-హోమ్‌కు అనుమతించాలని సూచించింది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరుగుతుండటంతో ఇంధనాన్ని పొదుపుగా వినియోగించుకోవాలని, అనవసర ఖర్చులు తగ్గించుకోవాలని ప్రధాని మోదీ ఇటీవల పిలుపునిచ్చారు. ఈ క్రమంలో ఇప్పటికే పలువురు ముఖ్యమంత్రులు, ప్రముఖులు భద్రతా శ్రేణిలో వాహనాలను తగ్గించుకుంటున్నారు.

## ఉన్నావ్ దోషి కుల్దీప్ సింగ్‌కు ఎదురుదెబ్బ

ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులు రద్దు చేసిన సుప్రీం

మరోమారు పూర్తి విచారణ జరపాలని ఆదేశం

న్యూఢిల్లీ,మే15 ఉన్నావ్ అత్యాచారం కేసులో జీవితఖైదు పడిన భాజపా బహిష్కృత నేత కుల్దీప్ సింగ్ సెంగర్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. సెంగర్ జైలు శిక్షను నిలిపివేస్తూ గతంలో దిల్లీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను.. తాజాగా అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ పిటిషన్‌పై మరోసారి విచారణ జరపాలని హైకోర్టును సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. దిల్లీ హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ సీబీఐ దాఖలు చేసిన పిటిషన్‌పై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చీతో కూడిన ధర్మాసనం శుక్రవారం మరోసారి విచారణ జరిపింది. ఈ సందర్భంగా తనను దోషిగా తేల్చడం, యావజ్జీవ కారాగార శిక్ష విధించడంపై సెంగర్ వేసిన అప్పీల్‌ను రెండు నెలల్లోగా పరిష్కరించాలని హైకోర్టును ఆదేశించింది. ఒకవేళ దోషిగా తేల్చడంపై నిర్ణయం తీసుకోలేకపోతే.. యావజ్జీవ శిక్షను నిలిపివేయాలని కోరుతూ అతడు దాఖలు చేసిన పిటిషన్‌పైనైనా ఉత్తర్వులు ఇవ్వాలని తెలిపింది. ఈ కేసు అర్హతలపై తాము ఎలాంటి అభిప్రాయం వ్యక్తం చేయడం లేదని, హైకోర్టు కొత్తగా విచారణ కొనసాగించవచ్చని పేర్కొంది. పోక్సో కేసులో విచారణ ఎదుర్కొంటున్న ఒక ఎమ్మెల్యేను ప్రభుత్వ ఉద్యోగిగా పరిగణించవచ్చా, లేదా అనే అంశాన్ని కూడా పునఃపరిశీలించాలని సీజేఐ హైకోర్టుకు సూచించారు. 2017లో ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఉన్నావ్ ప్రాంతానికి చెందిన ఓ మైనర్ బాలికను కిడ్నాప్ చేసి, అత్యాచారానికి పాల్పడ్డారని కుల్దీప్ సింగ్ సెంగర్‌పై అభియోగాలు నమోదయ్యాయి. దీనిపై విచారణ జరిపిన ట్రయల్ కోర్టు.. సెంగర్‌ను దోషిగా తేలుస్తూ జీవితఖైదు విధించింది. ఆ తర్వాత సుప్రీం ఆదేశాలతో ఈ కేసు ఉత్తర్‌ప్రదేశ్‌లోని ట్రయల్ కోర్టు నుంచి దిల్లీ హైకోర్టుకు బదిలీ అయ్యింది. దీనిపై గతేడాది చివర్లో విచారణ జరిపిన దిల్లీ హైకోర్టు సెంగర్ శిక్షను నిలిపివేస్తూ తీర్పు వెలువరించింది.

# పర్సెంటేజీ విధానంపై 15మందితో కమిటీ

**ఫిల్మ్ ఛాంబర్ కీలక నిర్ణయం**




సింగిల్ స్క్రీన్ థియేటర్ యాజమాన్యాలు, నిర్మాతలకీ మధ్య సినిమాల ప్రదర్శనల విషయంలో వివాదం నెలకొన్న క్రమంలో ఓ అంగీకారానికి వచ్చారు. దీనిపై వాణిజ్య మండలి అధ్యక్షుడు డి.సురేశ్‌బాబు ఆధ్వర్యంలో శుక్రవారం థియేటర్ యాజమాన్యాలు, నిర్మాతలు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఫిల్మ్ ఛాంబర్ కీలక నిర్ణయం తీసుకుంది. పర్సంటేజీ విధానంపై కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. 15 మందితో కమిటీ వేయనున్నట్లు వెల్లడించింది. ఈ కమిటీ రెండు నెలల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. దీనిపై సి.కల్యాణ్ మాట్లాడుతూ.. రెండు నెలల్లో సమస్య పరిష్కారం అవుతుందన్నారు. సినిమాల విడుదలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని స్పష్టంచేశారు. కమిటీలో ఐదుగురు నిర్మాతలు, ఐదుగురు ఎగ్జిబిటర్లు, ఐదుగురు డిస్ట్రిబ్యూటర్లు ఉంటారని ఆయన తెలిపారు. శుక్రవారం జరిగిన సమావేశంలో నిర్మాతలు అల్లు అరవింద్, చదలవాడ శ్రీనివాసరావు, సుప్రియ యార్లగడ్డ, రవి కిషోర్, మైత్రీ రవి, సి.కల్యాణ్, దిల్ రాజు, రాధా మోహన్, చెరుకూరి సుధాకర్, భోగవల్లి బాపినీడు, సాహు గారపాటి, సతీష్ కిలారు, నాగవంశీ, ఎస్ కె ఎన్, రాజేష్ దండా, ధీరజ్ మొగిలినేని దాదాపు 50 మంది నిర్మాతలు పాల్గొన్నారు. ఎగ్జిబిటర్స్ తరపున విజయేందర్ రెడ్డి, శ్రీధర్ తదితరులు హాజరయ్యారు.

## పెద్ది ప్రమోషన్లలో కొత్త ఎమోషన్

**బుచ్చిబాబును లాంగ్ డ్రైవ్ తీసుకెళ్లిన రామ్‌చరణ్**




రామ్ చరణ్, బుచ్చిబాబు కాంబినేషన్‌లో వస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ 'పెద్ది' విడుదలకు సిద్ధమవుతోంది. జూన్ 4న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో, చిత్ర యూనిట్ ప్రమోషన్ల స్పీడ్ పెంచింది. సినిమాపై హైప్ క్రియేట్ చేసేందుకు సరికొత్తగా ప్లాన్ చేస్తోంది. తాజాగా హీరో రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు ప్రచారంలో భాగంగా ఒక ప్రత్యేకమైన ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. అయితే ఇది మామూలు ఇంటర్వ్యూలా కాకుండా, రామ్ చరణ్ స్వయంగా కారు డ్రైవ్ చేస్తూ బుచ్చిబాబును ఒక షికారుకి తీసుకెళ్లారు. ప్రయాణంలోనే వీరిద్దరూ సినిమా ముచ్చట్లను పంచుకున్నారు. ఈ సందర్భంగా బుచ్చిబాబు మాట్లాడుతూ.. సినిమా పనులతో ఇంత బిజీగా ఉన్నప్పటికీ, నన్ను ఇలా లాంగ్ డ్రైవ్‌కు తీసుకువచ్చినందుకు థాంక్యూ చరణ్ సార్ అంటూ తన ఆనందాన్ని పంచుకున్నారు. దానికి చరణ్ స్పందిస్తూ.. 'అదంతా సరే కానీ, మన 'పెద్ది' సినిమా ఎప్పుడు వస్తుందో ప్రేక్షకులకు కచ్చితంగా చెప్పు' అని నవ్వుతూ అడిగారు. దీంతో వీరిద్దరూ కలిసి జూన్ 4న 'పెద్ది' సినిమా థియేటర్లలోకి వస్తోందని అధికారికంగా ప్రకటించారు. భారీ అంచనాలతో వస్తున్న ఈ చిత్రాన్ని ప్రేక్షకులందరూ థియేటర్లలో చూసి ఎంజాయ్ చేయాలని రామ్ చరణ్, బుచ్చిబాబు కోరారు.





# ఎట్టకేలకు థియేటర్లలోకి కురుప్ప




తమిళ స్టార్ హీరో సూర్య నటించిన భారీ చిత్రం 'కరుప్పు' విడుదలకు ఎట్టకేలకు అడ్డంకులు తొలగాయి. గత కొన్ని రోజులుగా ఈ సినిమా విడుదలపై నెలకొన్న అనిశ్చితి అభిమానులను, నిర్మాతలను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. అయితే అన్ని సమస్యలు సద్దుమణగడంతో సినిమా ప్రపంచవ్యాప్తంగా మే 15, శుక్రవారం థియేటర్లలో సందడి చేసింది. తెలుగులో ఈ సినిమా 'వీరభద్రుడు' పేరుతో విడుదల అవుతోంది. సినిమా విడుదల సందర్భంగా సూర్య అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డియర్ ఆల్.. మాతో ఉన్నందుకు ధన్యవాదాలు. ఈరోజు నుంచి 'కరుప్పు', 'వీరభద్రుడు' థియేటర్లలో విడుదల అవుతున్నాయి' అంటూ ఆయన సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ సందేశం అభిమానుల్లో ఆనందాన్ని నింపుతోంది. మొదట ఈ చిత్రాన్ని మే 14న విడుదల చేయాలని భావించినప్పటికీ, చివరి నిమిషంలో కొన్ని కారణాలతో విడుదల వాయిదా పడింది. దీంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఈ నేపథ్యంలో చిత్ర నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ప్రేక్షకులకు క్షమాపణలు తెలిపింది. కొన్ని ప్రయాణాలు కాలాన్ని మాత్రమే కాదు.. మనసును కూడా పరీక్షిస్తాయి. సినిమా కోసం ఎదురుచూసిన ప్రతి ఒక్కరికీ మేము క్షమాపణలు చెబుతున్నాం. విడుదలలో జరిగిన ఆలస్యం మమ్మల్ని కూడా బాధించింది. అయినప్పటికీ మాపై మీరు చూపించిన నమ్మకం, ప్రేమ మాకు ఎంతో బలం ఇచ్చాయి అంటూ నిర్మాణ సంస్థ భావోద్వేగ ప్రకటన విడుదల చేసింది. అలాగే 'కరుప్పు' కేవలం తమ సినిమా మాత్రమే కాదని, ప్రేక్షకులందరి కథ అని పేర్కొంది. ఎన్నో కష్టాలు, నిద్రలేని రాత్రుల తర్వాత ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నామని తెలిపింది. తమిళనాడు, తెలుగు రాష్ట్రాల్లో విడుదల ఆగిపోయిన సమయంలో ముంబై, పుణెలోని కొన్ని థియేటర్లలో సినిమా ప్రదర్శన జరిగినట్లు సమాచారం రావడంతో నిర్మాతలు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో సినిమా పైరసీకి గురయ్యే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు. సూర్య సరసన త్రిష హీరోయిన్‌గా నటించింది. ఈ చిత్రానికి ఆర్జే బాలాజీ దర్శకత్వం వహించారు. సంగీతాన్ని సాయి అభ్యంకర్ అందించారు.




# మెగాఫోన్ పట్టిన రామ్ పోతినేని




టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని తన అభిమానులకు అదిరిపోయే బర్త్ డే సర్ప్రైజ్ ఇచ్చారు. ఇన్నాళ్లూ తన నటనతో, డ్యాన్స్‌తో వెండితెరపై మ్యాజిక్ చేసిన రామ్, ఇప్పుడు సరికొత్త అవతారంలోకి మారబోతున్నారు. తన 23వ చిత్రం ద్వారా రామ్ దర్శకుడిగా పరిచయం కాబోతున్నట్లు అధికారికంగా ప్రకటించాడు. ఈ వార్త ఇప్పుడు ఫిల్మ్ నగర్ వర్గాల్లో సంచలనంగా మారింది. ఎవరూ ఊహించని విధంగా ఒక ఉత్కంఠభరితమైన సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌తో రామ్ తన దర్శకత్వ ప్రయాణాన్ని ప్రారంభించ బోతున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రానికి 'వీర' అనే పవర్ ఫుల్ టైటిల్‌ను ఖరారు చేసినట్లు సమాచారం. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ అత్యంత ఆసక్తికరంగా ఉంది. 'ది స్టోరీ ఆఫ్ ఏ లోన్ వోల్ఫ్' అనే ట్యాగ్‌లైన్‌తో వచ్చిన ఈ పోస్టర్ చూస్తుంటే, రామ్ ఒక ఇంటెన్స్ రోల్‌లో కనిపించబోతున్నారని స్పష్టమవుతోంది. ఈ సినిమా కోసం రామ్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. తన సొంత నిర్మాణ సంస్థ అయిన 'స్రవంతి మూవీస్' ఉండగానే, ప్రత్యేకంగా 'రాపో సినిమాటిక్స్' అనే కొత్త ప్రొడక్షన్ హౌస్‌ను ప్రారంభించారు. తన కలల ప్రాజెక్ట్‌ను రామ్ సోదరుడు కృష్ణ పోతినేని ఈ బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకం గా నిర్మించనున్నారు. దర్శకుడిగా తన నిర్ణయం గురించి రామ్ స్పందిస్తూ.. 'ఇన్నాళ్లు వాళ్ల కథల్లో నా ముఖం చూశారు.. ఈ కథలో నా గొంతు వింటారు' అంటూ పవర్ ఫుల్ కోట్‌ను షేర్ చేశారు. తనలోని మరో కోణాన్ని ఆవిష్కరించేందుకు రామ్ పూర్తి స్థాయిలో సిద్ధమైనట్లు ఈ మాటలు చెబుతున్నాయి. భారీ అంచనాలు నెలకొన్న ఈ చిత్రం డిసెంబర్‌లో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది.



# పల్లెటూరి ప్రేమకథ దూరదర్శిని

ప్రస్తుత కాలంలో సినిమా విజయాన్ని బడ్జెట్ నిర్ణయించడం లేదు, కేవలం కంటెంట్ మాత్రమే శాసిస్తోంది. బలమైన కథాంశంతో వస్తున్న చిన్న చిత్రాలు కూడా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను సాధిస్తూ సంచలనం సృష్టిస్తున్నాయి. సరిగ్గా అదే బాటలో, కేవలం కథనే నమ్ముకుని ఈ వారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం 'దూరదర్శిని'. టైటిల్‌తోనే సగటు ప్రేక్షకుడిలో పాత జ్ఞాపకాలను తట్టిలేపిన ఈ సినిమా, థియేటర్లలో సందడి చేస్తోంది. చిత్ర కథ మట్టపర్రు అనే పచ్చని పల్లెటూరి చుట్టూ తిరుగుతుంది. ఊరిలో కుల రాజకీయాలు, అంతరాలు ఉన్నప్పటికీ.. హరి (సువీక్షిత్), వాణి (గీతికా రతన్) చిన్నప్పటి నుండి ఒకరినొకరు ఇష్టపడతారు. ప్రతి శుక్రవారం దూరదర్శినిలో వచ్చే చిత్రలహరిని చూడటానికి వెళ్లే క్రమంలో వీరి మధ్య ప్రేమ చిగురిస్తుంది. అయితే, ఊరిలో పలుకుబడి ఉన్న వ్యక్తి, వాణి అన్నయ్య అయిన పరశురామ్‌తో హరికి గొడవ జరగడంతో వీరి ప్రేమాయణం మలుపు తిరుగుతుంది. పేదవాడైన హరి, పెత్తందారీ కుటుంబానికి చెందిన వాణిని ఎలా దక్కించుకున్నాడు? వీరి ప్రేమ కథకు కుల సమీకరణాలు ఎలా అడ్డంకిగా మారాయి? అనేదే ఈ సినిమా ఇతివృత్తం. ఒర్శకుడు కార్తికేయ 1990ల నాటి గ్రామీణ వాతావరణాన్ని, అప్పటి మనుషుల భావోద్వేగాలను అద్భుతంగా వెండితెరపై ఆవిష్కరించారు. ముఖ్యంగా 'దూరదర్శిని' అనేది కేవలం టైటిల్ మాత్రమే కాకుండా, కథలో ఒక కీలక




పాత్రలా సాగుతుంది. ప్రథమార్ధంలో హీరో హీరోయిన్ల మధ్య సాగే సన్నివేశాలు నెమ్మదిగా సాగినప్పటికీ, పల్లెటూరి అందాలు, అల్లరి చిల్లర కామెడీ ప్రేక్షకులను అలరిస్తాయి. విరామ సమయానికి కథలో వేగం పుంజుకుంటుంది. ద్వితీయార్థంలో కుల వివక్ష వల్ల కలిగే పరిణామాలు, భావోద్వేగపూరితమైన సన్నివేశాలు సినిమాను నిలబెట్టాయి. ÷-లక్లైమాక్స్‌లో వచ్చే ట్విస్ట్ ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. నూతన నటీనటులైన సువీక్షిత్, గీతికలు తమ నటనతో ఆకట్టుకున్నారు. తొలి చిత్రమే అయినా ఎంతో పరిణతితో నటించి పాత్రలకు ప్రాణం పోశారు. ఇక హీరో స్నేహితులుగా నటించిన భద్ర, బలరామ్ గ్యాంగ్ పండించిన కామెడీ అక్కడక్కడా నవ్వులు పూయిస్తుంది. విలనిజం పండించిన పరశురాం తన గంభీరమైన నటనతో మెప్పించారు.

# దేవదత్ పడిక్కల్, షెహనాజ్ గిల్ మధ్య ప్రేమాయణం

ఆర్సీబీ జట్టుకు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కేవలం ఆటపరంగానే కాకుండా ఆర్సీబీ ప్లేయర్ల వ్యక్తిగత విషయాలపై కూడా నెటిజన్లు ఎప్పుడూ ఆసక్తి చూపిస్తుంటారు. తాజాగా ఆర్సీబీ స్టార్ ప్లేయర్ దేవదత్ పడిక్కల్, పంజాబీ చిత్ర పరిశ్రమలో పాపులర్ అయిన షెహనాజ్ గిల్ మధ్య ప్రేమాయణం నడుస్తోందంటూ సోషల్ మీడియాలో వార్తలు హల్చల్ చేస్తున్నాయి. గత కొంతకాలంగా షెహనాజ్ గిల్ తరచుగా ఆర్సీబీ మ్యాచ్‌లకు హాజరవుతూ స్టేడియంలో కనిపిస్తున్నారు. సాధారణంగా సినీ ప్రముఖులు మ్యాచ్ లకు రావడం సహజమే అయినా షెహనాజ్ గిల్ ప్రత్యేకంగా దేవదత్ పడిక్కల్‌ను ఉత్సాహపరుస్తూ అభిమానుల దృష్టిని ఆకర్షించింది. అంతేకాకుండా షెహనాజ్ గిల్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తనకు దేవదత్ పడిక్కల్ బ్యాటింగ్ స్టైల్ అంటే చాలా ఇష్టమని.. అతను ఆడుతుంటే చూడముచ్చటగా ఉంటుందని మనసులో మాట బయటపెట్టింది. అప్పటి నుంచే వీరిద్దరి మధ్య ఏదో ఉందనే ప్రచారం మొదలైంది. తాజాగా షెహనాజ్ గిల్ తన ఇన్‌స్టా ఖాతాలో చేసిన ఓ పోస్ట్ ఈ పుకార్లకు మరింత బలాన్ని చేకూర్చింది. "నా మనసు ఆర్సీబీలో ఉంది, నా జీవితం పంజాబ్‌లో ఉంది. పంజాబీలు తమ మనసుకు నచ్చిన చోట ప్రాణాలను సైతం ఇవ్వగలరు" అని ఆమె రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌లో ఆమె 'ఆర్సీబీ' అని స్పష్టంగా ప్రస్తావించడం, అందులోనూ తన మనసు అక్కడే ఉందని చెప్పడంతో నెటిజన్లు ఓ అంచనాకు వచ్చేశారు. దేవదత్ పడిక్కల్‌ను ఉద్దేశించే ఆమె ఈ కామెంట్స్ చేశారని సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. ఈ డేటింగ్ వార్తలు గత కొన్ని రోజులుగా వైరల్ అవుతున్నప్పటికీ.. అటు దేవదత్ పడిక్కల్ కానీ, ఇటు షెహనాజ్ గిల్ కానీ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. మౌనం అర్ధాంగీకారం అని కొందరు అంటుంటే, కేవలం స్నేహం వల్లే షెహనాజ్ అలా రాసి ఉంటుందని మరికొందరు వాదిస్తున్నారు. ఏది ఏమైనా, వీరిద్దరి మధ్య ఏదో నడుస్తోందన్న వార్త మాత్రం ప్రస్తుతం క్రికెట్, సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

## బుమ్రా సారథ్యంలో అరుదైన మైలురాయి!



ఐపీఎల్ 2026 సీజన్‌లో ఐదుసార్లు ఛాంపియన్ ముంబై ఇండియన్స్ ఒక విలక్షణమైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. గురువారం ధర్మశాల వేదికగా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా టాస్ వేయడానికి రావడంతో ఈ అరుదైన ఘనత సాధ్యమైంది. రెగ్యులర్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా వెన్నునొప్పి కారణంగా ఈ మ్యాచ్‌కు దూరం కాగా, స్టాండ్-ఇన్ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వ్యక్తిగత కారణాల వల్ల అందుబాటులో లేడు. దీనితో బుమ్రా తన ఐపీఎల్ కెరీర్‌లో తొలిసారి నాయకత్వ బాధ్యతలు చేపట్టాడు. ఒకే సీజన్‌లో ముగ్గురు వేర్వేరు భారతీయ ఆటగాళ్లు (హార్దిక్, సూర్య, బుమ్రా) కెప్టెన్లుగా వ్యవహరించడం ఐపీఎల్ చరిత్రలోనే ఇదే మొదటిసారి. ఐపీఎల్ చరిత్రలో ఒకే సీజన్‌లో ముగ్గురు కెప్టెన్లను మార్చిన ఐదో జట్టుగా ముంబై నిలిచింది. గతంలో 2008లో ముంబై తరపున హర్భజన్ సింగ్, షాన్ పొల్లాక్, సచిన్ టెండూల్కర్ కెప్టెన్లుగా ఉండగా, ఆ తర్వాత పుణే వారియర్స్ ఇండియా (2013), సన్ రైజర్స్ హైదరాబాద్ (2021), పంజాబ్ కింగ్స్ (2024) ఈ జాబితాలో చేరాయి. అయితే పైన పేర్కొన్న జట్లన్నీ భారతీయులు ఇంకా విదేశీ ఆటగాళ్ల కలయికతో కెప్టెన్లను మార్చగా, ముంబై ఇండియన్స్ మాత్రం ఈసారి ముగ్గురు భారతీయులకే ఆ బాధ్యతలు అప్పగించి సరికొత్త ట్రెండ్ సెట్ చేసింది. వరుస గాయాలు, సీనియర్ల గైర్హాజరీ వల్ల ఈ పరిస్థితి తలెత్తినప్పటికీ, ఇది ముంబై టీమ్ లో ఉన్న లీడర్‌షిప్ డెప్త్‌ను తెలియజేస్తోంది. జస్ప్రీత్ బుమ్రా కెప్టెన్సీ అరంగేట్రం కోసం చాలా కాలం వేచి చూడాల్సి వచ్చింది. ఏకంగా 156 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడిన తర్వాత ఆయనకు కెప్టెన్ అయ్యే అవకాశం దక్కింది. లీగ్ చరిత్రలో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన తర్వాత కెప్టెన్సీ బాధ్యతలు తీసుకున్న రెండో ఆటగాడిగా బుమ్రా నిలిచాడు. ఈ లిస్టులో రవీంద్ర జడేజా 200 మ్యాచ్‌లతో టాప్ లో ఉండగా, ఇప్పుడు బుమ్రా మనీష్ పాండే (153), అక్షర్ పటేల్ (148), కీరన్ పొలార్డ్ (137) వంటి దిగ్గజాలను వెనక్కి నెట్టాడు. టాస్ సమయంలో బుమ్రా ఒక చమత్కారమైన కామెంట్ కూడా చేశాడు. ముంబైకి కెప్టెన్ కాకముందే టీమిండియా టెస్ట్ టీమ్ కు కెప్టెన్ అవుతానని ఎప్పుడూ అనుకోలేదని నవ్వుతూ చెప్పిన మాటలు సోషల్ మీడియాలో హైలైట్ అవుతున్నాయి. ఈ 2026 సీజన్ ముంబై ఇండియన్స్ జట్టుకు అస్సలు కలిసి రావడం లేదు. వరుస ఓటములతో పాటు నాయకత్వ మార్పులు జట్టును ఇబ్బంది పెడుతున్నాయి. టీమ్ లోని కోర్ గ్రూప్ అలాగే ఉన్నా, కెప్టెన్సీలో స్థిరత్వం లేకపోవడం వల్ల మైదానంలో ప్లానింగ్ కష్టంగా మారుతోంది. అయితే ఈ క్లిష్ట పరిస్థితుల్లో కూడా బుమ్రా కెప్టెన్‌గా రావడంతో అభిమానుల్లో కొత్త ఆశలు చిగురించాయి. ప్రధాన కోచ్ మాహేల జయవర్ధనే పర్యవేక్షణలో ఉన్న ఈ టీమ్, కనీసం మిగిలిన మ్యాచ్‌ల్లో గెలిచి తమ గౌరవాన్ని కాపాడుకోవాలని చూస్తోంది. ప్లేఆఫ్స్ రేసులో నుంచి ఔట్ అయినప్పటికీ, బుమ్రా లాంటి అగ్రెసివ్ బౌలర్ నాయకత్వంలో ముంబై కొత్త ఉత్సాహంతో ఆడుతుందనే అంచనాలు ఉన్నాయి.

## పంజాబ్ కింగ్స్ ప్లే ఆఫ్స్ అవకాశాలు క్లిష్టం

కచ్చితంగా నెగ్గాల్సిన మ్యాచ్ లో గతేడాది ఫైనలిస్టు పంజాబ్ కింగ్స్ మళ్లీ ఉస్సూరుమనిపించింది. వరుసగా ఐదో పరాజయంతో ప్లే ఆఫ్స్ అవకాశాలను క్లిష్టం చేసుకుంది. గురువారం ఐదుసార్లు చాంపియన్ ముంబై ఇండియన్స్ తో జరిగిన మ్యాచ్ లో 6 వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. అంతకుముందు సొంతగడ్డ ధర్మశాలలో జరిగిన మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 200 పరుగులు చేసింది.

ఓపెనర్ ప్రభ్ సిమ్రాన్ సింగ్ స్టన్నింగ్ ఫిఫ్టీ (32 బంతుల్లో 587, 6 ఫోర్లు, 4 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో శార్దూల్ ఠాకూర్ నాలుగు వికెట్లతో సత్తా చాటాడు. అనంతరం ఛేజింగ్ ను ముంబై చివరి ఓవర్లో ఛేదించింది. 19.5 ఓవర్లలో 4 వికెట్లకు 205 పరుగులు చేసింది. తెలుగు స్టార్ తిలక్ వర్మ సూపర్బ్ ఫిఫ్టీ ( 33 బంతుల్లో 75 నాటౌట్, 6 ఫోర్లు, 6 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో అజ్మతుల్లా ఒమర్ జాయ్ కు రెండు వికెట్లు దక్కాయి. ఈ విజయంతో ముంబైకి ఓదార్పు విజయం దక్కింది. మరోవైపు వరుసగా ఐదో పరాజయంతో ప్లే ఆఫ్ అవకాశాలను ప్రమాదంలో పడేసుకుంది పంజాబ్. శుక్రవారం జరిగే మ్యాచ్ లో చెన్నై సూపర్ కింగ్స్ తో లక్నో సూపర్ జెయింట్స్ తలపడనుంది. భారీ టార్గెట్ తో బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్ కు ఓపెనర్లు వెటరన్ రోహిత్ శర్మ (25), ర్యాన్ రికెల్టన్ (23 బంతుల్లో 48, 4 ఫోర్లు, 4 సిక్సర్లు) శుభారంభం అందించారు. ముఖ్యంగా ఆరంభంలో ఎక్కువగా స్ట్రైక్ తీసుకున్న రికెల్టన్ దడదడలాడించాడు. ఫోర్లు, సిక్సర్లతో చెలరేగుతూ పంజాబ్ బౌలర్లను ఒత్తిడిలిఓకి నెట్టాడు. దీంతో తొలి వికెట్ కు 61 పరుగుల శుభారంభం దక్కింది.

# మార్ష్ తుఫాన్ ఇన్నింగ్స్..
# చెన్నైపై లక్నో ప్రతీకార విజయం..!

ప్లే ఆఫ్స్ రేసులో నిలిచిన జట్లకు పోటీలో లేని జట్లు షాక్‌లు ఇస్తున్నాయి. పంజాబ్ కింగ్స్‌కు ధర్మశాలలో ముంబై ఇండియన్స్ ఝలక్ ఇవ్వగా.. విజయంతో ముందంజ వేయాలనుకున్న చెన్నై సూపర్ కింగ్స్‌ను లక్నో సూపర్ జెయింట్స్ ఓడించింది. ఆకాశ్ సింగ్(3-26) విజృంభణతో 187కు సీఎస్కే పరిమితమవ్వగా.. ఛేదనలో మిచెల్ మార్ష్(90) తుఫాన్ ఇన్నింగ్స్‌తో లక్నోను గెలుపు దిశగా నడిపాడు. వెంటవెంటనే మూడు వికెట్లు పడినా.. ముకుల్ చౌదరీ(13 నాటౌట్), నికోలస్ పూరన్(32 నాటౌట్)లు ప్రత్యర్థికి అవకాశమివ్వలేదు. కంబోజ్ ఓవర్లో పూరన్ నాలుగు సిక్సర్లతో లక్నో ప్రతీకార విక్టరీ సాధించగా... చెన్నై ఐదో స్థానం వద్దే ఆగిపోయింది. పంతొమ్మిదో సీజన్‌లో ప్లే ఆఫ్స్ సమీకరణాలు ఆసక్తి రేపుతున్నాయి. జోరు మీదున్న జట్లు ముందంజ వేస్తాయనుకుంటే అనూహ్యంగా కంగుతింటున్నాయి. శుక్రవారం లక్నో సూపర్ జెయింట్స్ చేతిలో చెన్నై సూపర్ కింగ్స్ చిత్తుగా ఓడింది. విజయంతో నాలుగో స్థానానికి ఎగబాకాలనుకున్న సీఎస్కే ఆశలకు లక్నో చెక్ పెట్టింది. 188 పరుగుల ఛేదనలో లక్నో ఓపెనర్లు దంచికొట్టారు. మిచెల్ మార్ష్(90), ఇంప్యాక్ట్ సబ్ జోష్ ఇంగ్లిస్(36)లు పోటాపోటీగా ఆడారు. చెన్నై ప్రధాన పేసర్ అన్షుల్ కంబోజ్‌ను ఉతికేసిన మార్ష్ 5వ ఓవర్లో నాలుగు సిక్సర్లు, ఫోర్‌తో 28 రన్స్ పిండుకున్నాడు. మార్ష్ 28 బంతుల్లోనే అర్ధ శతకం సాధించగా పవర్ ప్లేలోనే లక్నో స్కోర్ 80 దాటింది.



వీరబాదుడుతో లక్ష్యాన్ని కరిగిస్తున్న ఈ జోడీని ముకేశ్ చౌదరీ విడదీశాడు. ఇంగ్లిస్‌ను ఔట్ చేయడంతో 135 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఆ వెంటనే మార్ష్ రనౌటవ్వగా.. అబ్దుల్ సమద్(7)ను బౌల్డ్ చేసిన స్పెన్సర్ సీఎస్కే శిబిరంలో ఆశలు రేపాడు. టపటపా మూడు వికెట్లు పడంతో లక్నో స్కోర్ వేగానికి బ్రేకులు పడ్డాయి. అప్పటికే అవసరమైన పరుగులు తక్కువే కావడంతో ముకుల్ చౌదరీ(13 నాటౌట్), నికోలస్ పూరన్(32 నాటౌట్)లు దంచేశారు. కంబోజ్ వేసిన 17వ ఓవర్లో తొలి నాలుగు బంతుల్ని స్టాండ్స్‌లోకి పంపిన పూరన్ లక్నోకు 7 వికెట్ల విజయాన్ని అందించాడు.

### కార్తిక్ హాఫ్ సెంచరీ

ప్లే ఆఫ్స్ రేసులో నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్ భారీ స్కోర్‌తో లక్నో సూపర్ జయింట్స్‌కు సవాల్ విసిరింది. ఆకాశ్ సింగ్(3-26) ధాటికి టాపార్డర్ విఫలమైనా కుర్రాడు కార్తిక్ శర్మ(71) మెరుపు అర్ధ శతకంతో లక్నో బౌలర్లను బెంబేలెత్తించాడు. ప్రధాన ఆటగాళ్లు ఔటైనా ఒత్తిడిలోనూ గొప్ప ఇన్నింగ్స్ ఆడిన కార్తిక్ భారీ స్కోర్‌కు బాటలు వేశాడు. ఆఖర్లో శివం దూబే(32 నాటౌట్) ధనాధన్ ఆడడంతో స్కోర్ 180 దాటింది. ప్రిన్స్ యాదవ్‌ను ఉతికేస్తూ 6, 4, ,4, 6తో దూబే రెచ్చిపోగా సీఎస్కే నిర్ణీత ఓవర్లలో వికెట్ల నష్టానికి రన్స్ చేసింది.

# విభేదాలు ఉంటే పరిష్కరించుకోవాలి

### టీమిండియా మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్

ఐపీఎల్ 2026 సీజన్‌లో ముంబయి ఇండియన్స్ పరిస్థితి నిరాశజనకంగా ఉంది. ఆట కంటే కూడా జట్టు లోపల జరుగుతున్న పరిణామాలు ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ముఖ్యంగా కెప్టెన్ హార్దిక్ పాండ్య చుట్టూ ఏదో ఒక వివాదం తిరుగుతూనే ఉంది. నిన్న పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో హార్దిక్ ఆడకపోవడంపై రకరకాల చర్చలు మొదలయ్యాయి. అధికారికంగా వెన్నునొప్పి అని చెబుతున్నా, తెర వెనుక కథ వేరే ఉందనే ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో టీమిండియా మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ముంబయి మేనేజ్‌మెంట్ హార్దిక్ విషయంలో ఒక కఠినమైన నిర్ణయం తీసుకోవాలి అని సెహ్వాగ్ సూచించారు. ముంబయి ఇండియన్స్ డ్రెస్సింగ్ రూమ్‌లో హార్దిక్ పాండ్యకు, మిగిలిన ఆటగాళ్లకు మధ్య విభేదాలు ఉన్నాయనే వార్తలు గత కొంతకాలంగా వినిపిస్తున్నాయి. దీనిపై సెహ్వాగ్ స్పందిస్తూ ఒకవేళ ఈ రూమర్స్ నిజమైతే ముంబయి ఇండియన్స్ వెంటనే హార్దిక్‌ను జట్టు నుంచి రిలీజ్ చేయాలి అని అభిప్రాయపడ్డారు. జట్టులో క్రమశిక్షణ, సమన్వయం లేనప్పుడు ఎంతటి స్టార్ ప్లేయర్ ఉన్నా ప్రయోజనం ఉండదు అని సెహ్వాగ్ పేర్కొన్నారు. అయితే ఈ వార్తలు నిజమో కాదో తనకు తెలియదని, ఒకవేళ నిజం అని తేలితే మాత్రం కఠినంగా ఉండాలి అని ముంబయికి సూచించారు. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యతో పాటు సూర్యకుమార్ యాదవ్ కూడా ఆడలేదు. దీంతో జస్ప్రీత్ బుమ్రా జట్టు పగ్గాలు చేపట్టారు. బుమ్రా కెప్టెన్సీలో ముంబయి అద్భుత విజయాన్ని అందుకుని ఈ సీజన్‌లో నాలుగో గెలుపును నమోదు చేసింది. హార్దిక్ లేకపోయినా జట్టు గెలవడంతో, ఆయన అవసరం



టీమ్‌కు ఉందా లేదా అన్న చర్చ మొదలైంది. అయితే సెహ్వాగ్ మాత్రం క్రికెట్ పరంగా చూస్తే హార్దిక్ చాలా విలువైన ప్లేయర్ అని, కేవలం ఆటను బట్టి చూస్తే ఆయనను కచ్చితంగా రిటైన్ చేసుకోవాలి అని అన్నారు. సెహ్వాగ్ తన వివరణలో హార్దిక్ పాండ్య మార్కెట్ వాల్యూ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఐపీఎల్‌లో రిషబ్ పంత్ 27 కోట్లతో అత్యంత ఖరీదైన ఆటగాడిగా ఉన్నారు. హార్దిక్‌కు ఇప్పుడు వస్తున్న 16 కోట్లు చాలా తక్కువ అని, నిజానికి అతను కూడా 27 కోట్ల విలువైన ఆటగాడే అని సెహ్వాగ్ ప్రశంసించారు. హార్దిక్ గతంలో ముంబయిలో సాధారణ ప్లేయర్‌గా ఉన్నప్పుడు కూడా అద్భుతంగా రాణించారు అని, ఆయన ఆల్‌రౌండ్ ప్రతిభ జట్టుకు ఎప్పుడూ అవసరమే అని సెహ్వాగ్ గుర్తు చేశారు. డ్రెస్సింగ్ రూమ్‌లో తేడాలు ఉన్నాయనే వార్తలను సెహ్వాగ్ కొట్టిపారేయలేదు. ఒకవేళ చిన్న చిన్న మనస్పర్థలు ఉంటే వాటిని కూర్చుని మాట్లాడుకుని పరిష్కరించుకోవాలి అని ముంబయికి సలహా ఇచ్చారు. "క్రికెట్ అనేది టీమ్ గేమ్ అక్కడ విభేదాలకు తావు ఉండకూడదు. హార్దిక్ పాండ్య వంటి క్వాలిటీ ప్లేయర్ ముంబయిలో ఉండటం జట్టుకు ఎంతో బలం. వ్యక్తిగత ఇగోలను పక్కన పెట్టి జట్టు కోసం ఆడాలి" అని సెహ్వాగ్ సూచించారు. సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరించి హార్దిక్ సేవలను వాడుకోవడమే తెలివైన పని అని ఆయన అభిప్రాయపడ్డారు. పంజాబ్‌తో మ్యాచ్‌కు హార్దిక్ దూరం అవ్వడంపై మేనేజ్‌మెంట్ చెబుతున్న కారణాలను చాలామంది నమ్మడం లేదు. కేవలం వెన్నునొప్పి వల్లనే అతను ఆడలేదా లేక కావాలనే పక్కన పెట్టారా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. హార్దిక్ కనిపించకపోవడం బుమ్రా కెప్టెన్‌గా రాణించడం, జట్టు గెలవడం ఈ అనుమానాలను మరింత బలపరుస్తున్నాయి. ముంబయికి ఇంకా రెండు మ్యాచులు మిగిలి ఉన్నాయి. ఈ మ్యాచులలో హార్దిక్ తిరిగి జట్టులోకి వస్తారా లేదా అన్నది ఇప్పుడు ఉత్కంఠగా మారింది. ఒకవేళ ఆయన ఆడకపోతే ఇక ముంబయిలో హార్దిక్ కెరీర్ ముగిసినట్లే అనే కామెంట్స్ బలంగా వినిపిస్తున్నాయి. సెహ్వాగ్ లాంటి సీనియర్ క్రికెటర్ హార్దిక్‌ను రిలీజ్ చేయాలి అని అనడం ముంబయి ఫ్యాన్స్‌లో హాట్ టాపిక్ గా మారింది. వచ్చే ఏడాది మెగా వేలం ఉన్న నేపథ్యంలో ముంబయి ఎవరిని రిటైన్ చేసుకుంటుంది అన్నది ఆసక్తికరంగా మారింది. రోహిత్ శర్మ, బుమ్రా, సూర్యకుమార్ యాదవ్ వంటి స్టార్ ప్లేయర్స్ ఉన్న జట్టులో హార్దిక్ నాయకత్వంపై వ్యతిరేకత ఉందని వార్తలు వస్తున్నాయి. మరి మేనేజ్‌మెంట్ సెహ్వాగ్ అన్నట్లుగా హార్దిక్‌ను వదిలేస్తుందా లేక విభేదాలను సెట్ చేసి మళ్ళీ ఆయనకే పగ్గాలు ఇస్తుందా అన్నది వేచి చూడాలి.

# ధరల పెంపుపై ఆగ్రహం

హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం వేదికగా జరగనున్న మే 22న సన్‌రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌కు సంబంధించిన టికెట్లను తాజాగా విడుదల చేసింది సన్‌రైజర్స్ ఫ్రాంఛైజీ. అయితే ఈ సన్‌రైజర్స్, బెంగళూరు మ్యాచ్ టికెట్ల వ్యవహారం ప్రస్తుతం తీవ్ర దుమారం రేపుతోంది. విరాట్ కోహ్లీ, ప్యాట్ కమిన్స్ వంటి స్టార్ల పోరును చూడాలని ఆశపడ్డ అభిమానులకు ఇప్పుడు పెద్ద షాకే తగిలింది. మే 22న జరగనున్న ఈ హై-వోల్టేజ్ మ్యాచ్ కోసం నేడు అనగా గురువారం సాయంత్రం 5 గంటలకు టికెట్ల విక్రయాలు ప్రారంభమయ్యాయి. బుకింగ్ ప్రారంభమైన నిమిషాల్లోనే సుమారు 6 లక్షల మంది ఆన్‌లైన్ క్యూలో చేరడం విశేషం. భారీ ట్రాఫిక్ కారణంగా సర్వర్లు మొరాయించడంతో గంటల తరబడి వేచి చూసినా చాలా




మందికి టికెట్లు దక్కలేదు. కొద్దిసేపటికే 'సోల్డ్ ఔట్' బోర్డు కనిపించడంతో ఫ్యాన్స్ అవాక్కయ్యారు. ఈ మ్యాచ్‌కు ఉన్న క్రేజ్‌ను క్యాష్ చేసుకునేందుకు సన్‌రైజర్స్ హైదరాబాద్ ( ఫ్రాంచైజీ టికెట్ల ధరలను భారీగా పెంచేసింది. దీనిపై అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత మ్యాచ్‌ల్లో రూ. 750 గా ఉన్న కనీస టికెట్ ధరను ఈసారి రూ. 1,950కి పెంచారు. సామాన్య అభిమానులకు భారంగా మారేలా ఇతర గ్యాలరీల ధరలను కూడా భారీగా పెంచడంపై సోషల్ మీడియాలో నిరసనలు వ్యక్తమవుతున్నాయి. టికెట్ల కేటాయింపులో పారదర్శకత లేదని, అంతర్గతంగా భారీగా అక్రమాలు జరుగుతున్నాయని క్రీడా ప్రేమికులు మండిపడుతున్నారు. అధికారిక వెబ్‌సైట్‌లో నిమిషాల్లోనే మాయమైన టికెట్లు, బయట బ్లాక్ మార్కెట్‌లో విపరీతమైన ధరలకు లభిస్తున్నట్లు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కావాలనే టికెట్లను హోల్డ్‌లో పెట్టి, కృత్రిమ డిమాండ్ సృష్టిస్తున్నారని అభిమానులు విమర్శిస్తున్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609